అంధ్రపత్రిక దినపత్రిక
1—8—74 తేదీ నుండి చందా రేట్లు

	విదేశపత్రిక — 0—25 పైసలు	
	విదేశంద్వారా	పోస్టద్వారా
సంవత్సరమునకు —	రు. 88—00	95—20
ఆరుమాసములకు—	రు. 44—00	47—60
3 మాసములకు—	రు. 22—50	24—30
1 మాసమునకు—	రు. 7—50	—

ఉదయం ...
విజయవాడ
మంగళవారం
26—11—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 231
పుటలు : 4
వెల : 25 పైసలు

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

సి. బి. ఐ. నివేదిక ప్రచురణపై నిర్ణయం ప్రకటనకు లోక్‌సభాపతి ధిల్లాన్ నిరాకరణ

"ఓరి దేవుడోయ్! మళ్ళా రైల్వే ఛార్జీలు గాని మూడు రెట్లు పెంచేయరు కదా!"

న్యూఢిల్లీ, నవంబర్ 25 : దిగుమతి లైసెన్స్‌ల కుంభకోణం పై సి. బి. ఐ. నివేదికలో ఒక భాగాన్ని ప్రచురించడం కోర్టులో తీసుకొబడుతున్న చర్యలకు భంగకరం అవుతుందా లేదా అన్న విషయాన్ని నిర్ణయించే "సున్నితమయిన" పనికి రాజు పూనుకోలేనంది సభాపతి శ్రీ ధిల్లాన్ నేడు లోక్ సభలో గట్టిగా చెప్పారు.

నివేదికను సభకు సమర్పించాలని ప్రభుత్వం కాంక్షిస్తే చక్కేపంగా సమర్పించవచ్చు నని ఆయన అన్నారు.

దిగుమతి లైసెన్స్‌ల కుంభకోణంపై ప్రకటనలు చేసిన సలుగురు సంబంధిత ప్రతిపక్ష నాయకులు ప్రతిపాదించిన హక్కుల తీర్మానాల పై నేడు తరిగి పరిశీలన జరిగింది.

సి. బి. ఐ నివేదికను సభకు సమర్పించడం విషయంలో సభాపతి సలహా కోరాడని రక్షణ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శుక్రవారం నాడు సభలో వెల్లడించిన అనంతరం, ఆ నివేదిక యొక్క ఎ, బి, భాగాల ప్రతులు తనకు అందినవని సభాపతి నేడు వెల్లడించారు. ఎ భాగం శుక్రవారం రాత్రి పంపబడిందని, రెండవ భాగం నేటి ఉదయం పంపబడిందని ఆయన అన్నారు

వాటిని ప్రచురిస్తే కోర్టులో చర్యలకు భంగం కలుగుతుందేమో నిర్ణయించవలసిందని మంత్రి తమను కోరారని శ్రీ ధిల్లాన్ తెలిపారు. మొదటి భాగం తమకు అందగానే అందులో ఏ భాగం విషయంలో సలహా కావాలో చెప్పవలసిందని కోరుతూ రాజు రక్షణ మంత్రికి లేఖ వ్రాశామని ఆయన చెప్పారు.

కోర్టులో చేసుకు భంగం కలుగుతుందా లేదా అన్న విషయంలో ఒక అభిప్రాయానికి రావడం సభాపతి పని కాదని తాను అనుకుంటున్నానని ఆయన అన్నారు. ఈ విషయం మీద తాము కోర్టుతో సంబంధపడి దిగుమతులకోసేదని ఆయన పేర్కొన్నారు.

నివేదికను పరిశీలించడానికి "పార్లమెంటరీ పద్ధతిలో" సభాపతి సభ్యులలో సమయాన్ని పెట్టాలని ఆ వెంటనే శ్రీ హెచ్. ఎన్. ముఖర్జీ (మా. క.) సూచించారు. నిర్ణయానికి అవసరానికి సభా హక్కుల సంఘం సలహా యాన్ని సభాపతి తీసుకొబడుతుందని శ్రీ ఎన్. ఎస్. మిశ్రా (సంస్థా కాంగ్రెస్) సూచించారు.

కోర్టులోగా సని చెయ్యడం రక్షకు సంబంధిన సని అని సభాపతి అన్నారు.

సి. బి. ఐ. నివేదిక ప్రచురణ సంబంధి సభాపతి తన అభిప్రాయం తెలిసే మంచిదని హక్కుల సమస్య పరిష్కారాలు ప్రతిపక్షం చేసిన ప్రయత్నంపై సభలో గంటసేపు ధర్మ సందేహం ప్రకటన, కోపోద్రిక్త మయిన వాగ్వాదాలు, కేకేశ్వరులు చేరేగాయి.

రైల్వేమంత్రి శ్రీ ఎస్. ఎన్. మిశ్రా సభలో చేసిన ప్రకటనలోని విషయాలు, కోర్టులో దాఖలు చేసిన నేరారోపణపత్రంలోని విషయాలు నిరుద్ధంగా వున్నాయంటూ ఆయన పై సభాహక్కుల తీర్మానం ప్రతిపాదనకు శ్రీ భ్యోతిర్మయబోసు ప్రయత్నించగా క్రియతుయు వాజపాయ్, మధులిమాయ, ఎన్. ఎస్. మిశ్రా, పీలూమోడీ ఆయనను బుజ్జగించారు.

దీనిపై కొంతసేపు వాగ్వాదం జరిగిన తర్వాత సభాపతి ప్రస్తుతం చర్చలో వున్న హక్కుల తీర్మానం విషయం ముగిసేవరకు మరొకదాన్ని చేపట్టబోమని అన్నారు.

—:o:—

ముడి చమురు దిగుమతి తగ్గుదల

న్యూఢిల్లీ, నవంబరు 25: మనదేశంలోని మూడు విదేశీ మూడ కంపెనీలు 1974—75 లో అధికధరలకు ముడి చమురును దిగుమతి చేసుకున్నందువల్ల అదనంగా విదేశీమారక వ్యయం రు. 12 కోట్లు భర్చు కాగలదని నేడు రాజ్యసభలో పెట్రోలియం, రసాయనాలశాఖఉపమంత్రి శ్రీ సి.పి.మాజీపి తెలియజేశారు.

విదేశీమారక ద్రవ్యం కొరతవల్ల 1974—75 లో ముడి చమురు దిగుమతులను 194 వేల టన్నుల మేరకు తగ్గించనలసి వుంటుందని, అయినప్పటికీ దేశ అవసరాలు తీరడానికి ఎక్కువ అటంకాలు వుండకపోవచ్చు నని ఆయన అన్నారు.

లోక్‌సభకు సి. బి. ఐ. నివేదిక ఇస్తామని అనలేదు: గోఖలే వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 25: లైసెన్స్‌ల కుంభకోణం పై సి. బి. ఐ. నివేదికను లోక్‌సభకు సమర్పిస్తామని తాము ఎన్నడూ హామీ యివ్వలేదని న్యాయశాఖమంత్రి శ్రీ గోఖలే నేడు లోక్‌సభలో చెప్పారు.

దర్యాప్తు ఫలితాలను గురించి సభలో మనసువిప్పి మాట్లాడడం జరుగుతుందని మాత్రమే తాము చెప్పామని, ఆ పని జరిగిందని ఆయన అన్నారు. శ్రీ మధులిమాయే తను పై తెచ్చిన హక్కుల తీర్మానం సందర్భంగా తమ ప్రవర్తనను సమర్థించుకుంటూ ఆయన పై విషయాలు తెలిపారు.

ఆయన "నిజాయితీ లేని వ్యక్తి" అని, "కక్షుడు" ప్రతిపక్ష సభ్యులు పదేపదే ఆరోపించారు. వారు తమ ప్రకటనలను సందర్భశుద్ధి లేకుండా ఉదహరిస్తున్నారని శ్రీ గోఖలే ఆరోపించారు. నేరం జరిగిందని ఋజువైతే, నేరస్తులు గుర్తించబడితే న్యాయస్థానంలో వారిపై చర్య తీసుకోబడుతుందని తాము గత సమావేశంలో గట్టిగా చెప్పివున్నామని ఆయన అన్నారు.

న్యాయశాఖామంత్రిని జవాబిచ్చడానికి సభాపతి పిల్చినప్పుడు కొందరు ప్రతిపక్ష సభ్యులు ముఖ్యంగా శ్రీ ఎన్. ఎస్. మిశ్రా కోపంగా నిరసన తెలిపారు. ఆయన "నేరస్తుడని, సభ్యులు ప్రస్తావించిన అంశాలకు జవాబిచ్చడానికి ఆయనను పిలవరాదని శ్రీ మిశ్రా అన్నారు.

న్యాయశాఖామంత్రి కూర్చున్న తర్వాత శ్రీ లిమాయే మాట్లాడుతూ, సి. బి. ఐ. దర్యాప్తు ఫలితాలు తెలిపాక సభలో మనసు విప్పి అన్ని విషయాలు మాట్లాడడం జరుగుతుందని, గౌరవ సభ్యుల హక్కులకు పరిరక్షణకు తీసుకోదగు చర్యలను సభ అప్పుడు పరిశీలించడం సముచితంగా వుండగలదని సెప్టెంబర్ 5 వ తేదీన శ్రీ గోఖలే సభలో చెప్పారని, దర్యాప్తు నివేదిక అందిన తర్వాత దూరదృష్టిగల చర్యలు సభ పరిశీలించవచ్చునని మరలా సందర్భంలో ఆయన అన్నారని చెప్పారు.

మంత్రి తమంత తాముగా ఈ హామీ యిచ్చారని, కాని సభలో మనసు విప్పి మాట్లాడడం జరగలేదని, శ్రీ లిమాయే అన్నారు. అందువల్ల మంత్రి ప్రవర్తన సరిగా లేదని భావించి ఆయనను మందలించాలని శ్రీ లిమాయే కోరారు.

శ్రీ గోఖలే లేనప్పుడు, శ్రీ పీలూమోడీ కూడా లేని మంత్రికి అవకాశమివ్వడానికి ఒప్పుకోకపోగా, కాంగ్రెస్ సభ్యులు కేరలు పెట్టి ఆయనను కూర్చునేట్లు చేశారు.

న్యాయశాఖమంత్రి మాటలు పూర్తయిన తర్వాత శ్రీ మోడీకి అవకాశమిస్తానని సభాపతి అనగా, అప్పుడది అనవసరమవుతుందని శ్రీ మోడీ అన్నారు.

శ్రీ మిశ్రా తమను నేరస్తుడన్నందుకు శ్రీ గోఖలే అభ్యంతరం తెలిపారు.

—:o:—

హంగరీ ప్రధానిచే హెచ్. ఎం. టి. కర్మాగార సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 25 : హంగరీ ప్రధాని శ్రీ జేనోఫిక్ నేటి ఉదయం యిక్కడ బాలానగర్‌లోని హిందూస్థాన్ మెషీన్‌టూల్స్ కర్మాగారాన్ని సందర్శించారు. హంగరీయంత్ర పరికరాల శాఖామంత్రి డాక్టర్ హార్‌గాస్, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనిరెడ్డి, చేనేత పరిశ్రమాభివృద్ధి లాభ మంత్రి శ్రీ కె. పి. కేశవులు ప్రభృతులు హంగరీ ప్రధాని వెంటవచ్చారు. హెచ్. ఎం. టి. కర్మాగారం జనరల్ మేనేజర్ శ్రీ బి.రామచంద్ర హంగరీ ప్రధానికి పుష్పగుచ్ఛములు సమర్పించి స్వాగతమిచ్చారు.

శ్రీ ఫిక్ లోపాలు హంగరీ నుంచి వచ్చిన 36 మంది సాంకేతిక నిపుణుల బృందం కలిసి కర్మాగారాన్ని సందర్శించారు. శ్రీరామచంద్ర వివిధ విభాగాలు పని చేస్తున్న తీరును వారికి వివరించారు. హిందూస్థాన్ మెషీన్ టూల్స్ సంస్థకు హంగరీ సాంకేతిక సహకారాన్ని అందజేస్తున్నది.

హెచ్. ఎం. టి. వారు యిక్కడ నిలకల్పే విద్యుద్ఘటాల కర్మాగారానికి కూడా హంగరీ సాంకేతిక యంత్ర సహకారాన్ని అందిస్తున్నది. ఆ కర్మాగారం 1976లో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. విద్యుద్ఘటాల కర్మాగారం డిజైన్లు కూడా హంగరీ ప్రధాని చూశారు.

హంగరీలోని టంగ్‌స్రామ్ సంస్థతో విద్యుత్తీగల కర్మాగార నిర్మాణానికి సాంకేతిక సహకారం అందజేసే ఒప్పందంపై గత ఏడాది సంతకాలు జరిగాయి. కర్మాగారం నిర్మాణానికి దాదాపు 10 కోట్లరూపాయలు వ్యయమవుతుంది. ఫ్లోర్‌సెంట్ ట్యూబులు, విద్యుద్బల్బులు రూపొందించే తయారు అవుతాయి. హంగరీకి చెందిన 36 మంది నిపుణుల కుటుంబాలవారు వచ్చే మార్చి ఏప్రిల్ ప్రాంతాలు యిక్కడకు వచ్చి కర్మాగారం స్థాపనకు తోడ్పడతారు. హంగరీ ప్రధాని శ్రీ ఫికో యివాళ ఉదయం కుతుబ్‌షాహీలోని లజనియేషన్ గ్యాస్ ఫ్యాక్టరీని కూడా సందర్శించారు. ఈ కర్మాగారానికి కూడా హంగరీ సాంకేతిక సహాయాన్ని అందజేసింది.

రైల్వే ఉద్యోగుల బర్తరఫ్: రాజ్యసభలో మిశ్రావివరణ

న్యూఢిల్లీ, నవంబరు 25 : ఇటీవల జరిగిన రైల్వే సమ్మెలో బర్తరఫ్ చేయబడిన వారిలో ఇంకా 4777 మందికి ఉద్యోగాలు తిరిగి ఇవ్వలేదని నేడు రాజ్యసభలో శ్రీ కల్యాణ రాయ్ అడిగిన ప్రశ్నకు, రైల్వేమంత్రి శ్రీ ఎన్. ఎస్. మిశ్రా తిరస్కారపూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

ఎర్రోరా చర్యలు, దుర్భాషలు వంటి కారణాలపై బర్తరఫ్‌లు జరిగాయని, ఉద్యోగులు అప్పీళ్లను విచారించి ఇంతవరకు 12 వేల మందిని తిరిగి చేర్చుకున్నారని ఆయన చెప్పారు.

హంగరీ ప్రధాని మంత్రి శ్రీ జెనోఫిక్ భారత ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌ను 22 వ తేదీన న్యూఢిల్లీలో కలుసుకొని సమాలోచనలు జరిపారు.

35 లక్షల టన్నుల ఆహార ధాన్యాల దిగుమతి: లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 25 : ఈ ఏడాదిలో 35 లక్షల టన్నుల ఆహారధాన్యాలను విదేశాల నుంచి కొనుగోలు చేశామని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ ఎ.సి. పిండే తెలియజేశారు.

మనదేశంలో ధాన్యాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇతర దేశాల నుంచి మరి కొంత సరుకు కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నవన్నారు.

కొన్ని ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ గత సెప్టెంబరునాటికి ప్రభుత్వం వద్ద 28 లక్షల టన్నుల ఆహారధాన్యాల నిల్వలు కలవని చెప్పారు.

1974—75లో రాబీసీజనులో గోధుమ సేకరణ ఇంతవరకు 18.62 లక్షల టన్నుల మేరకు జరిగింది. నవంబరు 23 నాటికి మరి 4.25 లక్షల టన్నులు సేకరించబడింది.

ఆహారధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువులు అక్రమంగా నిల్వ చేసే బ్లాక్‌మార్కెట్ చేస్తున్నవారిని పట్టుకోడానికి రక్షణ నిబంధనలు అమలుపరుస్తున్నామని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం ఖరీఫ్ పంట కొన్ని సమస్యలపై తమకు శ్రీ జయప్రకాశ్‌లో ఏకీభావం ఉందన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ చంద్రశేఖర్ జవాబిస్తూ, సార్వమౌంటు లోను, ఉచితం ఇస్తే తమ సూచనలు మన్నించలేని శ్రీ జయప్రకాశ్‌కు తమకు సహకరించవలసిందిగా అనగా కంటున్నామని ప్రముఖేటుగా తమకు చెప్పుతున్నారని, చిన్న లేనిటి పంపు ఏర్పాటు ఇంత పెద్ద వివాదానికి దారితీస్తుందని తాము అనుకోలేదని అన్నారు. ఈ విషయంలో తనకు ఉద్దేశాలను అంటగట్టడం సమంజసం కాదన్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బారువా తమ సుగిలపు ప్రసంగంలో ఈ వివాదాన్ని గురించి స్పష్టంగా ప్రస్తావించారు. ప్రజాస్వామ్యం పట్ల కాంగ్రెసుకు నిష్ఠాగరిష్ఠమని, దురహంకారం కాంగ్రెస్ పోలాలం జరపాలని శ్రీ బారువా చెప్పినట్లు పార్టీ ప్రతినిధి తెలిపారు. ద్రావిడ్ లూమ్ సమస్యలో కాంగ్రెసుకు సంబంధం లేదు కాని వాటిని కాంగ్రెస్ వ్యతిరేక ప్రచారానికి పదికలుగా చేయరాదన్నారు. శ్రీ జయప్రకాశ్‌కు నీళ్ళాటలు చేసిన లేనిటి పింపులో ఏమి జరిగిందో తమకు తెలియదు కాని తమ పైనైనా, కాంగ్రెస్‌పార్టీ పైనకూడా ధ్వజమెత్తడానికి ఈ సమావేశం వేదిక అయిందన్నారు. ఉద్దేశం ఏదయినా, ఏదైనా, ఆరోపణ మంచి ఎం. పి. యి శ్రీ నారాయణ్‌ను సమర్థించారన్న భావం కలిగిందని, ఇది జరగకూడని విషయమని శ్రీ బారువా అన్నారు.

శ్రీ చంద్రశేఖర్‌ను ఖండించడానికి సమావేశంలో సాంప్రదాయాలు సమంజసంగా ఉన్నాయని విదేశాల ప్రశ్నించగా, శ్రీ జయప్రకాశ్‌కు లేనిటి పింపు ఇవ్వడం తగదు అని ఇందు మించు అందరూ భావించారని పార్టీ ప్రతినిధి చెప్పారు.

పాతకాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ్ గురువారంనాడు న్యూఢిల్లీలో శ్రీ జయప్రకాశ్‌నారాయణను కలుసుకున్నారు.

జయప్రకాశ్‌తో కాంగ్రెస్ ఎం. పి. ల గోష్ఠి: బారువా విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు25: శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు యంగేట్స్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్ గజనారం తేలేటి పింపు ఇస్తుండడం చెలరేగిన వివాదం గురించి సోమవారం సమావేశంలో ప్రముఖంగా చర్చకు వచ్చింది.

శ్రీ చంద్రశేఖర్ ఏర్పాటు చేసిన సమావేశానికి 60 మందికి పైగా కాంగ్రెస్ ఎం.పి.లు హాజరయినట్లు గురించి పత్రికా వెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్‌రే ప్రస్తుతించినట్లు, తెలుస్తోంది. ఈ సమావేశాన్ని గురించి తమ నివేదికలో శ్రీమతి ఇందిరాగాంధీకి సమావేశం చెప్పిన విషయాన్ని వివరిస్తూ, అసలు ఈ సమావేశానికి దారితీసిన కారణాలు వేరే అని శ్రీ జయప్రకాశ్ పత్రికలకు తెలియచేసారని శ్రీ రే చెప్పారు.

అంటే తమ అభ్యర్థనను అంగీకరించిన ప్రతివారికి శ్రీ జయప్రకాశ్ పత్రికా లేఖలు పంపి శ్రీ చంద్రశేఖర్ సమాధానం చెప్పినట్లు కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కేంద్రమంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్, జయప్రకాశ్ నారాయణ్‌తో మాట్లాడుతూ, ఇలాంటి సమావేశం ఎప్పుడూ ముందుగా ఎవరూ చెప్పలేని సమావేశానికి వచ్చిన సభ్యులు పార్లమెంటు సభ్యులు తమలో చెప్పినట్లు తెలిపారు. ఈ లోగా సజాతి శ్రీ చంద్రశేఖర్ అంటున్నా, తమకు ఏ లోపమయినా ఉండవచ్చు కాని ధైర్యం మాత్రం ఉండన్నారు. శ్రీ జయప్రకాశ్ వస్తారని తాము ఇంచుమించు ప్రతివారికీ చెప్పామని, ఈ విషయంలో కొంత అపోహ నివృత్తి అయినట్లుగా అన్నారు. దీపోత్సవ ఉద్యమం పట్ల తమ వైఖరి అందరికీ తెలిసినదే నని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. మధ్యలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు శ్రీ చంద్రశేఖర్ జవాబిస్తూ, శ్రీ జయప్రకాశ్ లేవదీసిన అనేక విషయాలు విమర్శించ వలసి వచ్చిందని తాము అనుకోలేదని అన్నారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిమితిని పెంచే విషయమై ప్రభుత్వం పరిశీలన: రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 25 : ఎన్నికల ప్రచారంలో అభ్యర్థుల ఖర్చు పరిమితిని పెంచే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు రాజ్యసభలో న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే చెప్పారు.

శ్రీ జె.పి. మాథుర్, మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, ఎన్నికల ప్రచారంలో అభ్యర్థుల ఖర్చుపై పరిమితి ఉండాలని ఎన్నికల శాసనం పరిశీలనకు నియమించిన సంయుక్త సంఘంలో మెజారిటీ సభ్యులు చెప్పారని తెలియజేశారు.

పరిస్థితులు ఖర్చుకు మారినందువల్ల పార్లమెంటుకు, శాసనసభలకు జరిగే ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చు పరిమితిని పెంచాలన్న అభిప్రాయం కూడా వ్యక్తమైందని, ఈ విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో కలదని, ఎన్నికల సంఘంలాగ వివిధ రాజకీయ పార్టీలతో కూడా ఈ విషయమై చర్చలు జరుపుతారని శ్రీ గోఖలే పేర్కొన్నారు.

ఎన్నికల ఖర్చు విషయమై ప్రభుత్వం ఆరమరికలు లేకుండా ఉన్నదని, రాజకీయ పార్టీలు నాయకులంతో పరిపూర్ణత త్వరలో చర్చలు జరుపవలసిందని మంత్రి చెప్పారు.

మరో ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, సంయుక్త సంఘం నివేదికపై ప్రభుత్వం పరిశీలించినదని ప్రజా ప్రాతినిధ్య సవరణ బిల్లు లోక్‌సభ పరిశీలనలో కలదని తెలిపారు.

శ్రీ సుబ్రమణ్యస్వామి ప్రశ్నకు శ్రీ గోఖలే సమాధానమిస్తూ, ఖర్చును తగ్గించుకొనే లక్ష్యంతో పార్లమెంటుకు, శాసనసభలకు ఒకే సారి ఎన్నికలు జరపాలన్న విషయాన్ని ప్రభుత్వం పరిశీలించడం లేదని చెప్పారు.

"శాసనసభలకు ఎన్నికలు జరపడం అనేక విషయాల మీద ఆధారపడి ఉంటుంది. అనేక కారణాల వల్ల రాష్ట్రాలలో శాసనసభలు రద్దు అవుతూ రాష్ట్రపతిపాలన నడుస్తుంది. అందువల్ల పార్లమెంటుకు, శాసనసభలకు ఒకే దఫా ఎన్నికలు జరపడం వీలుకాదు అని మంత్రి వివరించారు.

1971 పార్లమెంటరీ ఎన్నికలకుగాను ప్రభుత్వం రు. 14.43 కోట్లు ఖర్చు చేసింది. అభ్యర్థులు రు. 2.59 కోట్లు ఖర్చు చేశారు.

1972లో శాసనసభలకు జరిగిన ఎన్నికలలో ప్రభుత్వ ఖర్చు రు. 13.72 కోట్లు. కాగా అభ్యర్థుల ఖర్చు రు. 6.08 కోట్లు.

ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు డబ్బు విపరీతంగా ఖర్చుపెడుతున్నారని సభ్యులు చేసిన విమర్శలో తాను ఏకీభవిస్తున్నానని మంత్రి అన్నారు.

అభ్యర్థుల ఎన్నికల ఖర్చులో కొంత భాగాన్ని ప్రభుత్వం భరించాలని శ్రీ మాథుర్ చేసిన సూచనను మంత్రి తిరస్కరించారు.

సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఎన్నికల ఖర్చులపై ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్స్ ప్రధానమంత్రి ప్రయోజనాల కోసం చేశారని శ్రీ శ్యామ్‌లాల్‌గుప్తా చేసిన ఆరోపణను కూడా మంత్రి ఖండించారు.

ఎన్నికల సంఘం నిష్పక్షికమైన, స్వతంత్ర సంస్థ కాదని మార్క్సిస్టు సభ్యుడు శ్రీ నిరేన్ ఘోష్ విమర్శించారు. ఈ విమర్శలో నిజం లేదని మంత్రి శ్రీ గోఖలే అన్నారు.

మంగళ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, వోటర్ల వయోపరిమితి తగ్గించే ప్రతిపాదన లేదన్నారు.

దూరదర్శన్ పద్ధతి ప్రాతినిధ్యం ఉండాలన్న ప్రతిపాదన సమంజసంగా లేదని, దీనివల్ల ఎన్నికల ఖర్చు ఎలా తగ్గుతుందో తనకు బోధపడటం లేదని మంత్రి పేర్కొన్నారు.

ఎన్నికల శాసనాలను సంస్కరించడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నదని, ఈ విషయంలో సభ్యులు చేసే సూచనలను ప్రభుత్వం తప్పకుండా పరిశీలించగలదని ఆయన అన్నారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీపై అపోహలు పోవాలంటే... తెన్నేటి విశ్వనాథం సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 25 : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని గూర్చి ప్రజలలో ప్రబలిన అపనమ్మకాన్ని తొలగించడానికి కేంద్ర ప్రభుత్వం స్వలాభాన్ని ఆదుపుగా చేయడానికి ముఖ్యమయిన భవనాల నిర్మాణానికి ఇంజనీర్లను వెంటనే పంపాలని శ్రీ తెన్నేటి విశ్వనాథం ఢిల్లీలో ప్రధానమంత్రిని కలిసినప్పుడు ఇక్కడికి తిరిగి వచ్చాక, ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ చెప్పారు.

ప్రాజెక్టు ఆఫీసును ఢిల్లీ నుంచి విశాఖపట్టణానికి తరలించాలని కూడా వారు కోరారు. విశాఖ స్టీల్ కంపెనీ అనే పేరు ఒక సంస్థను ఏర్పాటుచేయాలనీ, దాని కార్యాలయాన్ని విశాఖలో ఉంచాలనీ కోరారు.

నిజ ఏర్పాటు విషయమై కేంద్రప్రభుత్వంవారు యిచ్చే అప్పు కోసం రాష్ట్ర ప్రభుత్వం కనిపెట్టుకుని కూర్చోకుండా, వారే పని ఆరంభించాలనీ, తరువాత కేంద్రం నుంచి డబ్బు రాబట్టుకోవచ్చునని కూడా ఆయన సూచించారు.

ఇప్పటికిలా ఇరిగేటికి ప్రభుత్వం మీద ఏర్పడిన అపనమ్మకం పోయే అవకాశం ఉన్నదని ఆయనఅన్నారు. ప్రధానమంత్రి స్వయంగా ఈ వ్యవహారాన్ని చూస్తున్నామని చెప్పినందున స్థలంపై ఈ పనులు ఆరంభమైతే, ప్రజలు, దేశం సంతోషిస్తారని ఆయన అన్నారు.

రాష్ట్రాలకు ఆహారధాన్యాలు: 65 శాతం అవసరాలు తీర్చినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 25 : అవారుపడ్డాలకు సంబంధించి ఆగస్టు, అక్టోబరు నెలల మధ్య రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అవసరాలను కేంద్ర నిల్వల నుంచి సుమారు 65 శాతం తీర్చినట్లు నేడు లోక్‌సభలో శ్రీ నాథురాం (పశ్చిమ) వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ. పి. పిండే జవాబు చెప్పారు. ఈ నెలలో మొత్తం 2132.14 టన్నులు కేటాయించారు.

ఈ క్రింది రాష్ట్రాలకు గత మూడు నెలలోను కేటాయించిన ఆహారధాన్యాలు అస్సాం 47.5 శాతం, బీహార్ 62.3 శాతం, గుజరాత్ 35.4 శాతం, కేరళ 69.9 శాతం, మధ్యప్రదేశ్ 73.2 శాతం, ఒరిస్సా 49.5 శాతం, రాజస్థాన్ 64.6 శాతం, తమిళనాడు 96 శాతం, యు పి. 59.9 శాతం, పశ్చిమ బెంగాలు 70.4 శాతం.

పశ్చిమాసియాలో శాంతి: అమెరికా రష్యాల సహకారం

మాస్కో, నవంబరు 25 పాలస్తీనా ప్రజల న్యాయమైన హక్కులను దృష్టిలో పెట్టుకుని పశ్చిమాసియాలో సుస్థిరమైన శాంతిని పునరుద్ధరించేందుకు పరస్పరం సహకరించుకోవాలని అమెరికా, రష్యాలు అంగీకరించాయి.

వ్లాడివోస్టాక్‌లో బ్రెజ్నెవ్, పోర్డ్ లీ మధ్య చర్చల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో పై విషయం పేర్కొనబడింది. ఈ ప్రకటన మీద ఇద్దరు నాయకులు సంతకాలు చేశారు.

న్యూయార్క్, నవంబరు 25 : సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాల్డ్‌హెయిం విన్నా ఇక్కడ నుంచి విమానంలో పారిస్ వెళ్ళారు. పారిస్ నుంచి బయలుదేరి సిరియా రాజధాని డమాస్కస్ వెడతారు.

గోలన్ పర్వత శ్రేణులలో సమితి శాంతి దళాల కాపలాగింపు సమస్యపై సిరియానాయకులతో ఆయన చర్చలు జరుపుతారు వాల్డ్‌హెయిం ఇజ్రేల్, ఈజిప్టులకు కూడా వెళ్ళి అక్కడి నాయకులతో చర్చలు జరిపి గురువారంనాడు ఇక్కడకు తిరిగి వస్తారు.

దొంగరవాణా నిరోధానికి సమగ్రమైన బిల్లు: లోక్‌సభలో ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు 25 : దొంగచాటు రవాణాను నిరోధించడానికి, విదేశీ మారకాన్ని ఆదాచేసి, సెంపదానికిగాను వ్యక్తులను నిర్బంధించే విలుకల్పించే సమగ్రమయిన బిల్లును ప్రభుత్వం నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టింది.

ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ బిల్లును ప్రతిపాదించే ముందు శ్రీ మధులిమాయే(సో)దాన్నివినుర్యిస్తూ,ఈబిల్లు "వినర్జ చూపేదిగా" ఉన్నదని, పౌరులకు కొన్ని ప్రాథమిక హక్కులు లేకుండా చేస్తుందని అన్నారు. అంతేగాక దొంగచాటు రవాణాదార్లు ఆస్తులను ఈ బిల్లు ముట్టుకోవడంలేదని ఆయన పేర్కొన్నారు.

దొంగచాటు రవాణాదార్లపై చర్య తీసుకోవడానికి సెప్టెంబరు 17వ తేదీన జారీచేయబడిన అంతరంగిక భద్రతా పరిరక్షణ (సవరణ) ఆర్డినెన్స్ స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టబడుతున్నది.

దీని 1974 నిబంధన మరియు,దొంగచాటు రవాణా కార్యకలాపాల నిరోధం బిల్లు లంటారు. ప్రిసెంటివ్ డిటెన్షన్‌కు సంబంధించి రాజ్యాంగంలో గల 22వ అధికరణం నిబంధనలకు అనుబంధంగా ఈ బిల్లుతయారు చేయబడిందని బిల్లు వివరణపత్రంలో పేర్కొనబడింది.

ఈ బిల్లు సూటిలంగా, సవరించబడినఅంతరంగిక భద్రతా, పరిరక్షణ శాసనం (మైసా) పరిధిలోనే ఉన్నప్పటికీ, నిర్బంధం ఉత్తర్వులు జారీచేసే అధికారాల రకాలను బాగా పరిమితం చేస్తున్నది. మైసా క్రింద కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా, అదనపు జిల్లా, మేజిస్ట్రేటులు, పోలీసు కమిషనర్లు నిర్బంధ ఉత్తర్వులను జారీ చేయవచ్చు. కాగా ఈ బిల్లు క్రింద కేంద్ర ప్రభుత్వం, లేదా రాష్ట్ర ప్రభుత్వం, లేదా కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రత్యేకంగా అధికారం పొందిన సంయుక్త కార్యదర్శికన్నా తక్కువ హోదా కాని అధికారి లేదా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన ప్రత్యేకంగా అధికారం పొందిన కార్యదర్శి కన్నా తక్కువ హోదా కాని అధికారి నిర్బంధ ఉత్తర్వులు జారీ చేయవచ్చు.

దేశీయోత్పాదకం అదా లేదా పెంపునకు భంగకరమయిన కార్యకలాపాలు, దొంగచాటు రవాణా లేదా అందుకు ప్రోత్సాహం, దొంగచాటుగా దేశంలోకి వచ్చిన వస్తువుల రవాణాల వస్తువులను అగ్గర పుంచుకోవడం, అలాంటి కార్యకలాపాలు సాగించే వ్యక్తులకు ఆశ్రయమివ్వడం మొదలయిన కార్యకలాపాల నిరోధానికి వ్యక్తులను నిర్బం

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. కార్తిక శు. ద్వాదశి

1974వ సం. నవంబరు 26 మంగళవారం మంగ శు. ద్వాదశి: రా. 11.01, తదుపరి: వ 2 30, వర్జ్యం లేదు.

1974వ సం. నవంబరు 27 బుధవారం బుధ శు. త్రయోదశి: రా. 10.51, అశ్విని వ 3 08, వర్జ్యం: వ. 11.01 మొదలు 12 39 వరకు. రా. 12.44 మొదలు 2 20 వరకు.

శ్రీ ఆనందనామ సం. కార్తిక శు. ద్వాదశి మంగళవారం

ఫోర్డు — బ్రెజ్నెవ్ సమావేశం

—:o:—

అణ్వస్త్రాలు ఎంత భయానకరమైనవో సూక్ష్మక్రిములు, కృత్రిమ రసాయనాలు కొన్నిటిని వినియోగించే ఆధునిక అస్త్రాలు కూడా అంత భయంకరమైనవే. వీటి ప్రయోగం ఎటువంటిది ఇంతవరకు జరుగకపోవటంచేత అణ్వస్త్రాలతో పోలికలకి అవకాశం ఏర్పడలేదు. అయితే, సూక్ష్మక్రిములు, రసాయనాలమీద ఆధారపడే అస్త్రాలని కనిపెట్టినవారు వాటిశక్తి ఎటువంటిదో కొంతవరకైనా ఊహించగలిగారు. దీనివలననే కావచ్చు ఈ అస్త్రాల పరీక్షలు లేక ప్రయోగాలు ఇంతదాకా జరుగలేదు. అణ్వస్త్రాల విషయంలో కూడా ఈరకం భయం కలిగిఉంటే వాటి పరీక్షలు, ప్రయోగాలు నేటి స్థాయిని అందుకొని ఉండకపోవచ్చుననిపిస్తోంది. అణ్వస్త్రాల ప్రమాదాలని గురించి హెచ్చరిస్తూ వచ్చిన వారి సంఖ్యకి ఎప్పుడూ కొదువలేదు. పెద్ద రాజ్యాలమధ్య పోటీలు, విరోధాలు ప్రస్తుతం పేరుకుపోయివున్న అణ్వస్త్రాలని పుష్టిచేయనటంలో సందేహంలేదు. పోటీలు, విరోధాలలో మునిగిపోయిఉన్నవారికి కూడా అప్పుడప్పుడు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రమాదాలు అర్థంకాక మానవు. వారిలో ఈ చైతన్యం అధికం అయినప్పుడు మానవజాతి సంరక్షణని గురించి మరింత గాఢంగా ఆలోచించటానికి అవకాశం ఏర్పడుతూ ఉంటుంది. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేయటానికి అందరూ ప్రయత్నించాలి. అణ్వస్త్రాల ప్రేలుడులవలన వచ్చే ప్రమాదాలు ఊహకందనివి. వాటి ఉత్పత్తి ఎంతఖర్చుతో కూడినదో అందరికి తెలిసిన విషయం. ప్రపంచం అంతటా పెట్రోలు లేక చమురు సంక్షోభం రోజు రోజుకీ అధికం అవుతోంది. ఆ యుధాల మీదయ్యేఖర్చు తగ్గితే మానవజాతికి మేలు కలిగించగలిగే పనులమీద ఖర్చులోపెరిగే అవకాశంఉంటుంది. ప్రస్తుతం అమెరికా, రష్యాల నాయకులలో అణ్వస్త్రాల ప్రమాదాలని తగ్గించాలన్న కోరిక బలంగా ఉండటానికి ఎన్నో నిదర్శనలు కన్పిస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు శ్రీ ఫోర్డు, సోవియట్ నాయకుడు శ్రీ బ్రెజ్నెవ్‌ని వ్లాడివోస్టాక్‌లో కలుసుకున్నారు. ఈ సమావేశంలో అణ్వస్త్రాలు తగ్గాలన్న అభిప్రాయానికి పునాదులు ఉదయించవచ్చు. ముందు ముందు ఆశాజనకమైన పరిణామాలు కొన్ని సంభవిస్తాయని ఎదురు చూడటంలో తప్పులేదు. చమురు కొరతని అణుశక్తి కొంతవరకైనా తీర్చగలదని ఈ సందర్భంలో గుర్తుచేసుకొనవచ్చు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నవనర యప్రియము తన మనంబునకగుదా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఎన్నికల చట్టం సవరణకు సంస్థా కాంగ్రెసు సూచనలు

న్యూఢిల్లీ, నవంబరు 25: ఎన్నికైన తమ ప్రతినిధులను ఉపసంహరించే అధికారం ప్రజలకు ఉండేవిధంగా ఎన్నికల చట్టాన్ని సంస్కరించాలని సంస్థా కాంగ్రెసు కోరుతున్నది.

"ప్రజాస్వామ్యానికి పేరులు"అనే సంస్థలాగాకు ఎన్నికల సంస్కరణల సంఘానికి సమర్పించిన ఒక వినతిపత్రంలో సంస్థా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సికందర్ బక్త్ ఈ మేరకు ఒక సూచన చేశారు.

సంస్థా కాంగ్రెసు ఎ. ఐ. సి. సి. ఈ సందర్భంలో రూపొందించిన తొమ్మిది సూత్రాల పథకాన్ని కూడా ఆయన అందజేశారు. ప్రధాన మంత్రి, ప్రతిపక్ష నాయకుడు, భారత ప్రధాన న్యాయమూర్తి సమక్షిగా ముగ్గురు సభ్యులతో కూడిన ఎన్నికల సంఘాన్ని నియమించాలని పరికొన్ని ఇతర సూచనలతో పాటు ఆ పథకం సూచించింది

ఎన్నికలలో దామాషా ప్రాతినిధ్య పద్ధతిని ప్రవేశపెట్టాలని వ్యక్తిగతంగా తాముకోరుతున్నామని, అయితే ప్రస్తుత ఎన్నికల పద్ధతిని కొనసాగించరాదని తమ పార్టీ ఇంత వరకు సూచించలేదని శ్రీ బక్త్ అన్నారు.

మార్క్సిస్టుపార్టీ సూచనలు

ఎన్నికలలో అభ్యర్థి, అతని పార్టీ చేసే ఖర్చులకేగాక, వేసేపోస్టర్లకు, ఉపయోగించే వాహనాలకు, పంపిణీ చేసే తదితర ప్రచారవస్తు సామగ్రికి కూడా పరిమితి విధించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) కేంద్ర సంఘం తన వినతిపత్రంలో సూచించింది

ఎన్నికల ప్రచారం జరిగే సమయంలో ఆకాశవాణి, టెలివిజన్‌ను అఖిలపక్ష సంఘం పర్యవేక్షణక్రింద ఉంచాలనీ, పోలింగ్ పూర్తి అయిన వోట్ల లెక్కింపు పోలింగ్ బూత్‌తోనే మొదలయ్యే ప్రారంభం కావాలనీ, రోటర్ల సంతకాలు తీసుకొనడం, కంప్యూటర్ పోయిల్‌కు ముద్రవేయడం రద్దుకావాలనీ కూడా వినతిపత్రం సూచించింది.

వెనుకటి ఎన్నికలలో అధికారపక్షం కుతంత్రాలు చేసిందని వినతిపత్రం లో పేర్కొంది.

ఎన్నికలలో ఒక నియోజకవర్గంలోగాని, బూత్‌లోగాని కుతంత్రాలు జరిగాయని ప్రతిపక్షాలు సమిష్టి అభిప్రాయాన్ని లేదా మెజారిటీ అభిప్రాయాన్ని వ్యక్తం చేసినప్పుడు ఆ ఎన్నికలను రద్దుచేసి, కొత్తగా ఎన్నికలు జరుపాలని వినతిపత్రం సూచించింది.

మెడికల్ ఎంటరెన్సు పరీక్ష: తెన్నేటి విజ్ఞప్తి

ఏలూరు, నవంబరు 25: ఈ సంవత్సరం జరిగే ఎం. బి. బి. ఎస్ కోర్సు మెడికల్ ఎంటరెన్సు పరీక్షకు పి. యు. సి., ఐ. ఎస్. సి. పరీక్షలలో ఉత్తీర్ణులయిన విద్యార్థుల కూర్పూ నీయరాదన్న ఆంధ్రవిశ్వవిద్యాలయంవారి నిర్ణయం న్యాయమైనదికాదని శ్రీ తెన్నేటి విశ్వనాథం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత సంవత్సరం వరకు ఈ విద్యార్థులకు అవకాశం యివ్వారని, ఇంటర్మీడియెట్ పరీక్ష ఉత్తీర్ణులయినవారిలో సరినమానంగా పరిగణించారని కూడా పేర్కొన్నారు.

ప్రస్తుతం గల నిబంధనలలో ఏదయినా మార్పులు, సర్దుబాటులు చేయదలిస్తే కనీసం రెండు సంవత్సరాల వ్యవధిలో తెలియజేయాలి. కొత్త పద్ధతికి విద్యార్థులు అలవడడానికి వీలు ఉంటుందన్నారు.

ఈ సంవత్సరం ఎంటరెన్సు పరీక్ష 1975 జనవరిలో జరుగవచ్చునని విద్యార్థులు అంతవరకు స్థానిక కళాశాలలలో బి. ఎస్.సి. చదువుతుంటారని ఈ విద్యాసంవత్సరంను కూడా పరిగణనలోకి తీసుకుంటే భారతీయ వైద్యమండలివారు కోరే విద్యాకాలం సరిపోతుందని అన్నారు.

అందువల్ల విద్యార్థుల మరొక పర్యాయం పరిశీలించి ఐ. ఎస్. సి., పి.యు. సి. విద్యార్థులను మెడికల్ ఎంటరెన్సు పరీక్షలకు హాజరుకానీయడానికి అనుమతించవలసిందిగా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

లెవీ ఇవ్వనందుకు 6 నెలలు శిక్ష

కాకినాడ, నవంబరు 25: మూడవ అదనపు ప్రథమశ్రేణి మునసబు మేజిస్ట్రేటు శ్రీ టి. ఎస్. రెడ్డి ఈ నెల 18వ తేదీన కాకినాడ తాలూకా పంబేరు గ్రామములకు చెందిన ఒక రైతు తనకి కేటాయించిన 40 క్వింటాల్స్ ఉత్పత్తిదారుల లెవీ ధాన్యమును యివ్వనందుకుగాను, ఆరు నెలలు కఠిన శిక్ష మరియు రెండు వందల రూపాయలు జరిమానా విధిస్తూ జరిమానా చెల్లించనిపక్షాన మరియొక రెండు నెలలు సాధారణ జైలుశిక్ష అనుభవించవలెనని తీర్పు చెప్పారు.

సహకారరంగంలో అన్నికులాలకు ప్రాతినిధ్యం: రత్నసభాపతి సూచన

విజయవాడ, నవంబరు 25: ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమితనఖాబ్యాంకు ప్రధానాధికారిగా నియమితులయిన శ్రీ వి.రత్న సభాపతిని అభినందించడానికి విజ్ఞానక్కడ కృష్ణా జిల్లా భూమి తనఖా బ్యాంకు ఆధ్వర్యాన సభ ఏర్పాటు చేయబడింది. ఈ సభకు కృష్ణా జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

శ్రీ రత్నసభాపతి ప్రసంగిస్తూ భూమి తనఖా బ్యాంకులు పేదప్రజల అవసరాలుతీర్చడానికి ఉపయోగపడాలని, కాని చట్టాలలోని నిబంధనలలోని గల కొన్ని అడ్డంకుల వల్ల ఈ విధంగా జరగడం లేదని చెప్పారు.

ఆయన ఇంకా యిలా వివరించారు:

"రైతులను నమ్మరాదన్న దృక్పథంతో ఈ బ్యాంకుల అధికారులు పనిచేస్తున్నారు. మొదట ఈ దృక్పథంలో మార్పు రావాలి. ఇందుకోసం నేను గట్టిగా కృషి చేస్తాను. నిస్సారమైన భూములు గల పేద రైతులకు సహాయం చేయటం ఈ బ్యాంకుల లక్ష్యం. ఈ లక్ష్యం నెరవేరినప్పుడే వ్యవసాయ రంగంలో ఉత్పత్తులు బాగా పెరుగుతాయి.

ఈ బ్యాంకులు ఇచ్చే ఋణాలలో 5 శాతం కూడా సన్నకారు రైతులకు అందడంలేదు. ఎక్కువ ఋణాలను పెద్దరైతులే పొందుతున్నారు. తనిఖీనాయరో ఈ బ్యాంకులు ఇచ్చే ఋణాలలో 75 శాతం బలహీన వర్గాలవారు పొంద గలుగుతున్నారు. అక్కడ ఈ బ్యాంకుల పాలక వర్గంలో బలహీన వర్గాలకు కొన్నిస్థానాలు రిజర్వు చేశారు.

మన రాష్ట్రంలో కూడా చట్టంలో ఇలాంటి మార్పు తీసుకు రావడానికి ప్రయత్నిస్తాను.

భూమి విలువ మదింపులో లోపాలు జరుగుతున్నవి. ధరలు పెరిగిన దృష్ట్యా ఈ మదింపును ఇప్పటి విలువకంటే 50 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నాము. ఈ మేరకు సర్క్యులర్ కూడా జారీ చేశాము. మున్ముందు 75 శాతం మేరకు పెంచడానికి కృషి చేస్తాము. ఋణాల మంజూరులో జాప్యం తొలగించడానికి చర్యలు తీసుకుంటున్నాము.

ఈ బ్యాంకుల అధ్యక్ష పదవులలో అన్నికులాల వారికి ప్రాతినిధ్యం ఉండేదుకునేలాగా లోటేషన్ పద్ధతి ప్రవేశ పెట్టదలచాము. ఈ పద్ధతివల్ల ఇలాంటి సాంఘిక సేవా సంస్థలపై కొన్ని కులాల ప్రాబల్యం తొలగిపోతుంది. సహకార రంగంలోని అన్ని సంస్థలకు ఈ విధానం వర్తింప చేయడం సముచితమని నేను భావిస్తున్నాను."

తొలుత శ్రీ మండల వెంకటస్వామి మాట్లాడుతూ సన్నకారు రైతుల సమస్యలను వివరించారు.

శ్రీ వి. వి. నరసింహారావు మాట్లాడుతూ భూమి తనఖా బ్యాంకుల పాలనా యంత్రాంగంలో తగిన మార్పులు చేసి, చిన్న రైతులకు తోడ్పడే విధంగా పటిష్టం చేయాలని, చిన్న స్వతంత్ర వ్యవస్థగా రూపొందించి ఋణాల పంపిణీ సక్రమంగా జరిగేటట్లు చూడాలని కోరారు.

శ్రీ సుంకర సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ రత్న సభాపతి నిస్వార్థ ప్రజాసేవకులని ఆయన ఈ కొత్త పదవిలో శక్తివంచనలేకుండా కృషి చేయగలరని నమ్ముతున్నానని చెప్పారు.

తొలుత శ్రీ మండలి శ్రీరామమూర్తి సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ నేగుంట సుకరామబ్రహ్మం వందన సమర్పణ చేశారు.

—:o:—

ప్రతిపక్షాల ఐక్యసంఘటన: వాజ్‌పాయ్ ఆశాభావం

కన్నూరు, నవంబరు 25: ప్రతిపక్ష పార్టీలలో సమైక్యత తీసుకొనివచ్చేందుకై శ్రీ జయప్రకాశ్‌నారాయన్ చేస్తున్న ప్రయత్నాల ఫలితంగా, జాతీయ స్థాయిలో అనగా మొత్తం దేశానికి సంబంధించి, కాంగ్రెసు పార్టీకి ప్రత్యామ్నాయంగా ఉండగల వర్గం రూపొందగలదని ఆశాభావమును, లోక్‌సభ జనసంఘ పక్షం నాయకుడు శ్రీ అటల్‌బిహారీ వాజ్‌పేయీ నిన్నక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వ్యక్తం చేశారు.

కనీస కార్యక్రమం ప్రాతిపదికగా ప్రతిపక్ష పార్టీ ఐక్యసంఘటనను (యునైటెడ్ ఫ్రంటు) ఏర్పరచుటకు అప్పుడే చర్యలు ఉపక్రమింపబడినవని ఆయన పేర్కొన్నారు.

కనీస కార్యక్రమం ప్రాతిపదికగా యీ ఫ్రంటు ఎన్నికలకు పోటీ చేయగలదని "ప్రజల అభ్యర్థులు"గా ఒకే గుర్తుతో యీ ఫ్రంటు తరపున అభ్యర్థులు పోటీ చేసే అవకాశం బాగా ఉందని శ్రీ వాజపేయీ వివరించారు.

రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి లక్ష్యాల సాధనకు చిక్కులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 25: కేంద్రం నిధులు కేటాయించే విధానం చూస్తే అందవన సంవత్సర ప్రణాళికలో రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదన లక్ష్యాలు నెరవేరుతాయా అనే సందేహం కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలి అధ్యక్షులు శ్రీ నార్ల తాతారావు ఇక్కడ పేర్కొన్నారు.

నల్గొండ జిల్లా ఆలేరు సమీపంలోని కొలనుపాక వద్ద 132 కిలోవాట్‌ల విద్యుత్ సబ్—స్టేషన్ నిర్మాణానికి శ్రీ తాతారావు శంకుస్థాపన చేస్తూ 5వ ప్రణాళికలో రాష్ట్రంలో చేపట్టిన విద్యుత్ ఉత్పాదన కేంద్రాల నిర్మాణానికి రు. 400 కోట్లు ఖర్చు కాగలదన్నారు. అయితే ప్రస్తుతం జరుగుతున్న 5వ ప్రణాళిక మొదటి సంవత్సరానికి రు. 80 కోట్లు అవసరం కాగా రు. 40 కోట్లు మాత్రమే కేంద్రం ఇస్తున్నదని వచ్చే ఏడాది కూడా అదే మేరకు నిధులు అభించగలవని కేంద్రం సూచించిందని ఆయన అన్నారు. సహజ వనరులైన నీరు, బొగ్గు ఉన్నప్పటికి 5వ ప్రణాళిక కాలంలో విద్యుత్ ఉత్పాదన లక్ష్యాన్ని చేరలేమనే అనుమానం ఆయన వెలిబుచ్చారు.

అభ్యమైన విద్యుత్‌ను బట్టి విస్తరణ కార్యక్రమాలు జరగాలని ఆయన అన్నారు. తగినన్ని నిధులు సమకూరిస్తే, ఆంధ్రప్రదేశ్ 5వ ప్రణాళికలో అవసరమైన మేరకు ఉత్పత్తి చేయగల శక్తిలో వుందని శ్రీ తాతారావు వివరించారు. వ్యవసాయానికి సరఫరా చేసే విద్యుత్ రేట్లు తగ్గించే ప్రశ్న లేదని ఆయన స్పష్టం చేశారు.

విద్యుచ్ఛక్తి మండలికి మొత్తం సాలీనా రు. 21 కోట్ల మేరకు నష్టం వస్తున్నదని, అందులో 7 కోట్ల వరకు వ్యవసాయరంగానికి సరఫరా చేయడం వల్ల నష్టం వస్తోందని శ్రీ తాతారావు తెలిపారు. లోంగటానా విద్యుత్ వినియోగించే వారిపై తీవ్ర చర్యలు కైకొనడానికి నిర్ణయించినట్లు ఆయన చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన విద్యుత్ ప్రాజెక్టుల చీఫ్ ఇంజినీర్ శ్రీ ఎ. ఆర్. ఎస్. రావు విద్యుత్ వాడకం సమర్థంగా సాగడానికి ప్రజల సహకారం అవసరమని చెప్పారు. సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కె. వి. రంగయ్యచెట్టి స్వాగతం చెబుతూ ఆలేరు, భువనగిరి, రామన్నపేట, జనగాం ప్రాంతాలకు ప్రస్తుతం హైదరాబాద్‌నుండి విద్యుత్ సరఫరా జరుగుతోందన్నారు. కొలనుపాకలో 132 కిలోవాట్‌ల సబ్—స్టేషన్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతానికి ఎక్కువ నోల్టేజి గల విద్యుత్ సరఫరా అవుతోందన్నారు. సబ్—స్టేషన్ నిర్మాణం రు. 50 లక్షల ఖర్చుతో వచ్చేవేసవిలోకు పూర్తికాగలదని వివరించారు.

సర్వశ్రీ రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, పి. చెన్నారెడ్డి, టి. అప్పిరెడ్డి, ఎం. ప్రకాశరావు, సి. రామకృష్ణారెడ్డి ప్రభృతులు మాట్లాడుతూ సబ్—స్టేషన్ నిర్మాణానికి నిర్ణయించిన నిధ్యుచ్ఛక్తి మండలి వారిని అభినందించారు.

భారత్ అణుశక్తి సాధనం పరీక్ష ఫలితం: డాక్టర్ రామన్న వివరణ

పూనా, నవంబరు 25: రాజస్థాన్‌లోని పోఖరాన్ ప్రాంతంలో భారతదేశం ఇటీవల భూగర్భంలో జరిపిన అణుశక్తిసాధన పరీక్ష వల్ల ఇదమిత్థమైన ఫలితం కనీసం ఒక్కసారైనా సంభవించింది— ఎడారి ఇసుకను అది శిలా స్ఫటికాలుగా మార్చివేసింది.

"ఈ పరీక్ష ఫలితం ఏమిటని మీరు అడుగుతే, ఇసుక శిలాస్ఫటికాలుగా మారిపోయిందని చెప్పవలసి ఉంటుంది" అని భాభా అణుశక్తి పరిశోధనా కేంద్రం (బి. ఎ. ఆర్. సి.) డైరెక్టర్ డా. రాజారామన్న మొన్న ఇక్కడ తెలియజేశారు.

రు. 10 లక్షలు విలువ చేసే మైక్రోట్రాన్ అనే ఒక పెద్ద యంత్రానికి —ఎలెక్ట్రాన్‌లకు అధిక శక్తిని కల్పించేందుకు ఉపయోగించే సాధనం— పూనా విశ్వవిద్యాలయంలో నిన్న ఉదయం ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన ఈ విషయం చెప్పారు. ఈ యంత్రాన్ని అమెరికా అణుశక్తి సంస్థ ఈ సంవత్సరారంభంలో పూనా విశ్వవిద్యాలయానికి విరాళంగా ఇచ్చింది.

డా. రామన్న తమ ప్రసంగం కొనసాగిస్తూ రాజస్థాన్ ఎడారిలో అణుశక్తి సాధనం పరీక్ష వల్ల ఏర్పడిన శిలాస్ఫటికాలను భాభా అణుశక్తి పరిశోధనా సంస్థలో పరిశీలిస్తున్నారనీ, వాటితో గణనీయమైన అణుధార్మికశక్తి గోచరించిందని తెల్పారు. ప్రయోగం జరిపిన చోట ఇంకా త్రస్యతాలు జరుగుతూనే ఉన్నాయనీ ఫలితాలు అందుతున్నాయనీ అన్నారు. అణుశక్తి సాధనం ప్రేలుడు వల్ల 10కోట్ల డిగ్రీల ఉష్ణం జనించినట్లు ఇంత వరకు జరిగిన పరిశోధనలో వెల్లడి అయిందనీ, ఆ ఉష్ణమే ఇసుకను శిలా స్ఫటికాలుగా మార్చి ఉంటుందనీ ఆయన వివరించారు.

పూర్ణిమా రియాక్టర్ ప్రాముఖ్యం

భారతీయ నిపుణులు ఇటీవల నిర్మించిన పూర్ణిమారియాక్టర్ ఉపఖండంలో అణువిద్యుత్ సమస్యపరిష్కారానికి చాలావరకు పరిష్కరించగలదని డా. రామన్న అణుశక్తి సంఘం పరిశోధనా కార్యక్రమాన్ని వివరిస్తూ తెల్పారు. ఫాస్ట్ బ్రీడింగ్ రియాక్టర్లలో ప్లూటోనియం వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని "పూర్ణిమా" రియాక్టర్ సమకూర్చగలదని ఆయన చెప్పారు.

—:o:—

బెంగుళూరు క్రికెట్ పోటీ: 260 పరుగులకు భారత్ ఆలౌట్

బెంగుళూరు, నవంబరు 25: ఇక్కడ నెస్ట్‌ఇండీస్—భారత్ జట్ల మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ పోటీలో నిన్న మూడవ రోజు ఆట ముగిసే వేళకు వెస్ట్‌ఇండీస్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో ఒక వికెట్ నష్టానికి 40 పరుగులు చేసింది.

అంతకు ముందు భారత్ జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 260 పరుగులకు అంతా అవుటయ్యారు. వెస్ట్‌ఇండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 289 పరుగులు చేసింది.

స్కోరు వివరాలు:—

భారత్ తొలి ఇన్నింగ్స్:

గవాస్కార్ : 14, అంజనీర్ : 3, హెచ్. కనిట్కార్ : 65, బి. ఆర్. విశ్వనాథ్ : 29, ఎం. ఎ. కె. పటౌడి : 22, బి. పి. వి.పటేల్ 2, ఇ. డి. సోల్కర్ : 14, అబిద్‌అలి : 49, వెంకటరాఘవన్ : 1, ప్రసన్న 23, బి. ఎస్. చంద్రశేఖర్ (నాటౌట్) 5, అదనపు పరుగులు : 33.

మొత్తం 260 పరుగులకు ఆలౌట్.

వికెట్ల పతనం : 1—23, 2—23, 3—112, 4—154, 5—157, 6—163, 7—197,8—199, 9—241, 0—260.

అయోధ్యలో ఉన్న గజ బలములో కొన్ని ఏనుగులు వింధ్య పర్వతమునందు, కొన్ని హిమగిరి యందు పుట్టిన మహాగజాలు. ఎత్తుదీ, శరీర పుష్టికీ కొండలే. కొన్ని బలానతము, మహాపద్మము, అంజనము, నాగమనము— అనే దిగ్గజాల వంశమునందు జన్మించినవి. కొన్ని భద్రము, మంద్రము, మృగము— అనే మూడు రకాల జాతులలో జనించినవి. కొన్ని భద్ర మంద్రమృగ సంకరములు. కొన్ని భద్రమంద్ర జాతి సంకరములు. కొన్ని భద్రమృగజాతి సంకరములు. కొన్ని మృగమంద్రజాతి సంకరములు. మదించి నడగొంటల్లా, గుర్తు ఏనుగులు అయోధ్య రాజ్యలక్ష్మికి తమ భుజల దంత కాంతులతో నిత్య విజయ నీరాజ నానిస్తూ ఉంటాయి. శతాటి చతురంగ బలం అయోధ్యలో రెండు దూజనాల మేర ఉండి 'అయోధ్య' అనే పేరును యథార్థం చేసింది. (యుద్ధం చేయడానికి సాధ్యంకానిది అయోధ్య.)

(దశరథుణ్ణి అతిరథుడని చెప్పడంవల్ల రథ సంపదను చెప్పినట్లు గ్రహించాలి.)

[సశేషం]

జన్మస్థలంలో నిర్మించాలి

ఆర్యా, ఈ వారపు తెలుగు పత్రికలలో దేనిలోన్నైనాసరే మనకు కానవస్తున్న వార్త "హైదరాబాద్‌లో చిత్ర పరిశ్రమ"— "అభివృద్ధి" పై వార్తను చదివినవారెవరైనా "జలగం వెంగళరావుగారు రాజధానిలో చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తున్నారని" నిస్సందేహంగా చెప్పవచ్చు. మన నటులు రామారావుగారు, తదితరులు హైదరాబాద్‌లో స్టూడియోలు కట్టించవచ్చు. చిత్ర పరిశ్రమను భాగ్యనగరమునకు తరలించవచ్చు. మరి వారి జన్మస్థలమైన గుంటూరు—విజయవాడల సంగతి ఆలోచించారా? క్రితంలో జరిగిన "తెలంగాణా", "ఆంధ్ర" ఉద్యమాలను మరిచారా? ఉద్యమాలను గూర్చి పూర్తిగా అవగాహన చేసికొని జన్మస్థలమైన ఆంధ్రలో నిర్మిస్తే బాగుంటుంది. ఆంధ్రలో చిత్ర పరిశ్రమను స్థాపించి అభివృద్ధి చేయాలనే సదభిప్రాయంతో నున్న "కృష్ణా" లాంటి వారిని ప్రోత్సహించి తోడ్పడవలసిందిగా ఆంధ్రామాత్యులను కోరుచున్నాను. తరువాతను నటీనటులకు, సాంకేతిక నిపుణులకు శిక్షణ ఇచ్చు ఇన్‌స్టిట్యూట్ ఒకటి మాత్రం ఆంధ్రలో స్థాపించవలసినదిగా పత్రికా ముఖంగా కోరుచున్నాను.

జి. ఎస్. జి. ప్రసాదు, వినుకొండ.

మద్యపాన నిషేధం

ఆర్యా, మహాత్మాగాంధిగారి ఆదుగుజాడలలో నడిచేవారు ఆయన బోధించిన మద్యపాన నిషేధాన్ని అవలుచెయ్యక పోవటం మంచిదికాదు. అంతేకాక మద్య వ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టటం సిగ్గుచేటు.

మాదేవుళ్ల సుబ్బారావు, మెయిన్‌బజార్ భద్రాచలం, ఖ. జి.

ఒక కోణంలోనే చూపు

ఆర్యా, పదవులు పొందటానికి, నిలుపుకొనటానికి ఉద్యమాలని ప్రారంభించటం అధికారంలో వున్న పార్టీవారికి అలవాటయింది. అందుచేత, వారు ప్రతి ఉద్యమాన్ని ఆ కోణంలోనే చూస్తారు, విమర్శిస్తారు.

ఎ. పి. రాఘవేంద్రరావు, అంగర, తూ. గో. జి.

అంబేద్కర్ సూచన

ఆర్యా, శ్రీ జయప్రకాష్‌నారాయణని గురించి 8.11.74వ తేది ఆంధ్రపత్రికలో శ్రీ వై. ఇ. శివకుమార్, పామిడి వెలిబుచ్చిన అభిప్రాయం తొందరపాటుతో రాసినట్లుంది. రాజకీయం కొద్దిగా ఏ మాత్రం తెలిసినవారయినా భారత దేశంలో ఒక నిస్వార్థ రాజకీయ వ్యక్తి శ్రీ జయప్రకాష్ అని ఒప్పుకొనితీరుతారు.

కీ. శే. అంబేద్కర్ సాంఘిక, ఆర్థిక లక్ష్యాలని సాధించవలసినవారు రాజ్యాంగానికి అనుకూలమయిన పద్ధతులనే అనుసరించాలని అన్నారు.

1974లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో శ్రీ బి. సి. పేరుని కొందరు సూచించగా ఆయన తిరస్కరించారని గమనించాలి.

నెల్లి సూర్యప్రకాశరావు, నెల్లి గారపాటి నాయుడుగారి పిఠి, పరమేశ్వరీపార్కు వద్ద, అనకాపల్లి— 531 001.

పదవీవ్యామోహం

ఆర్యా, దేశ నాయకులలో శ్రీ జయప్రకాష్‌నారాయణ్‌గారు అగ్రగణ్యులు. ఆయన పదవీ వ్యామోహం లేని నాయకులు. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా వున్నప్పుడు ఆయన జయప్రకాష్ నారాయణ్ కావాలి అన్న రోజులు కూడ కలవు. అయినప్పటికి శ్రీ జయప్రకాష్ ప్రధాని పదవిని ఆశించక, ప్రజాసేవ పదవి లేకనే చేయవచ్చునని లోకమునకు తెలిసి, తాను సర్వోదయ నాయకుడై ప్రజా సేవ చేయుచునే ఉన్నారు. ఆయనకు నిజముగా పదవీ వ్యామోహం గనక వున్నట్లయితే, ఆయన ఎప్పుడో మన రాష్ట్రపతి అయి ఉండెడివారు. అట్టి సుహృదయుని, పామిడికి చెందిన శ్రీ వై. ఇ. శివకుమార్ (ఆంధ్రపత్రిక, 8.11.1974) లేఖ కిర్రిక్కలో "శ్రీ జయప్రకాష్‌కు ప్రధాని పదైన మంత్రి పదవి ఇస్తే నా ఉద్యమం టక్కున నిలిచిపోక పోతుందా?" అన్న మాటలు మహా నాయకుడైన శ్రీ జయప్రకాష్‌గారిని అవమానించినట్లుగా భావించుచున్నాము. ఇందుకు మేము చాల చింతిస్తున్నాము.

కామూరి వెంకటసుబ్బారావు, డి.సి.ఆర్. ప్రసాద్, కవుతరం, కృ. జి.

టి. ఏ; డి. ఏ. లు

ఆర్యా, గ్రామోద్యోగులు తమ ఫిర్యాదుల్ రాష్ట్రపర్యటనకి వెళ్లటానికి తగిన డి.ఏ., టి. ఏ. ప్రభుత్వంవారు మంజూరు చెయ్యాలి. ఇప్పటికి నిబంధనలు మారలేదు.

భద్రరాజు వెంకటయ్యనారాజు. కరణం, గురజనాపల్లి, కాకినాడ తాలూకా, తూ. గో. జి.

సంక్షిప్త వార్తలు

బందరు

కృష్ణాజిల్లా కాంగ్రెసు అడ్‌హాక్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ రేవాల బుచ్చిరామశేషయ్యశ్రేష్ఠిని, విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షతన ఇటీవల చేసిన బాధ్యతల స్వీకారం చేయించారు. జిల్లాలో లఘు, కుటీర పరిశ్రమల ఏర్పాటుకు తోడ్పడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. శ్రీ ఎన్. మాధవరావు పట్టాభిషేక అధ్యక్షులు, శ్రీ బాలకృష్ణ ఉపాధ్యక్షులు, శ్రీ ఎం. రమణారావు కార్యదర్శి, శ్రీ జె. వి. ప్రభాకరరావు కోశాధికారిగా కార్యవర్గం ఎన్నికయింది.

భీమవరం

డా. ఎం. బాపిరాజు అధ్యక్షతన భీమవరం అయోధ్య థియేటర్‌లో సమావేశం జరిపి జిల్లా జరుగు అనగా తేది నుండి 20వ తేదీ వరకు ఇక్కడ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. డా. పి. యస్ చెట్టి ఈ శిబిరానికి ఆధ్యక్షత వహిస్తారు.

చిత్ర సంబేనారికి ఉచిత భోజన సదుపాయం సమకూరుస్తారు. కంప్ల, అద్దములు కూడా ఉచితంగా ఇస్తారు.

మంతెన

నర్సాపురం నియోజకవర్గ పరిధిలో మంతెన నర్సింహం శ్రీ ఆర్. భాస్కరరావు రాజీనామా చేసినందున ఏర్పడిన ఖాళీకు శ్రీ పెండ్యాల సీతారామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

చిత్రసమీక్ష

రోటీ, కపడా ఔర్ మకాన్

'ఉపకార్' చిత్ర నిర్మాత మనోజ్‌కుమార్ నిర్మించిన మరొక చక్కటి చిత్రమిది. చదువున్నా ఉద్యోగం లేక, కష్టపడినా కడుపు నిండా తిండిదొరక్క, అన్నవస్త్రాలకోసం, తల దాచుకునే చోటుకోసం బ్రతుకంతా అరాటపడే సామాన్య ప్రజల జీవన సమస్యలను ఇతివృత్తంగా తీసుకుని రూపొందించిన ఈ చిత్రంలో మనోజ్‌కుమార్, తన దర్శకత్వంలోని

రేడియో లైసెన్సింగ్

1963లో స్థాపితమై ఉచితబోధనతోనూ కూడినరేడియో మెకానిక్ & సివిధశాఖలుయందు ట్రయినింగ్ పొందుటకు నీవా సీటురిజర్వుచేసుకోండి. స్త్రీలకు ప్రత్యేకవిభాగం. వివరములకు 1రూ. ఎం.ఒ పంపండి. డైరెక్టర్, బాలన్ టెలిపోన్ రేడియో గ్రాడ్ట్రయినింగ్ కాలేజి (Govt Regd) ఏ.టి. అగ్రహారం, గుంటూరు.4

ప్రకటన

దేను విజయవాడ 1 టవున్ కొత్తపేట (బ్రాహ్మణవీధి) నాతివారింటియందు యిష్టులు వంటి కంచుపిళ్ళ కనకయ్యగారి భార్య అన్న పూర్ణమ్మగారితాలూకు న్యూనిషిల్ 4వ నాల్గు డోరునెం.9-3-66లు.Asst,No2636లు రెవిన్యూవార్డు 31రు బ్లాకు నె10N.T.S. నె 511ర్లు దాఖలా దానాయిల్లువగైరా స్థిరాస్తి చ. గ. 136 ల అస్తిని కంచుపిళ్ళ కనకయ్య, అన్నపూర్ణమ్మగార్ల మరణానంతరం వారల సంతతియగు, నారాయణ కంచుపిళ్ళ నాగేశ్వరరావు, 2. శ్రీనివాసరావు, (కుమారెలు) 3. నాగోతి సత్యేశ్వరమ్మ, 4. గూడేల రాజేశ్వరమ్మ, 5. లక్ష్మీబాయిగార్ల పల్ల క్రయం పాందులకు ఏర్పాటు చేసుకుని తి. 20—10—74 తేదీన విక్రయ ఎగ్రిమెంటును వ్రాయించుకొనియున్నాను. సదరు స్థిర వేజ్రవాయింపుకుని రిజిస్టరు చేయుటకు సిద్ధముగాయున్నాను. గాన సదరు ఆస్తిపై ఏవ్యక్తినాఆక్షేపణలు పుచ్చుకొనెడల యీ రోజు లగాయితూ వారం రోజులలోగాసరియైన ఆధారములతో యీ క్రింది అడ్రసుకు తెలియ పర్చవలెను. లేనిచో ఆక్షేపణలు లేవని ఎంచి రిజిస్టరు వగైరాలు చేసుకోబడునని యిందు మూలముగా తెలియ పర్చడమైనది.

మద్దిన వెంకటసుబ్బయ్య వ్రాలు,
విజయవాడ, పూలబావివీధి నెం. 1.
డోరు నెం: 11—21—25.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నేలంకోటీసు

అనంతపురం ఫారెస్టు డివిజను

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా,1975 సం.నకుగాను అనంతపురం డివిజను రిజర్వులు, అన్ రిజర్వులలోని తుంకి ఆకు(బీడీ ఆకు) 30—11—1974 తేదీన ఉదయం 11 గంటలకు అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసునందు జిల్లా ఫారెస్టు ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలం వేయబడును. ఇతర వివరములు అనంతపురం జిల్లా ఫారెస్టు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

యస్. జయరామ్,
జిల్లా ఫారెస్టు ఆఫీసరు, అనంతపురం.

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

వేలపు ప్రకటన

గుంటూరు ఫారెస్టు డివిజనుకు చెందిన బాపట్ల, రేపల్లె రేంజీలోని జీడి గింజల యూనిట్లు, కుంకుడు కాయల యూనిట్లు 6—12—74వ తేది ఉదయం 11 గంటల నుండి గుంటూరు జిల్లా అటవీ శాఖాధికారిచే గాని, వారి అనుమతి పొందిన మరొక ఉద్యోగిచేగాని, గుంటూరు జిల్లా ఫారెస్టు ఆఫీసు ఆవరణలో చేయబోవే నిక్రయించబడును. చేయు పూర్తి వివరములు గుంటూరు జిల్లా అటవీ శాఖాధికారి నుండి గాని గుంటూరు డివిజనులోని యే రేంజి ఆఫీసరువారినుండి గాని పొందవచ్చును.

(సం) టి. వెంకటయ్య,
డివిజనల్ అటవీశాఖాధికారి, గుంటూరు.

కాంగ్రెస్‌పార్టీ పటిష్టతకు, వాగ్దానాల అమలుకు 13 అంశాల కార్యక్రమం

న్యూఢిల్లీ, నవంబర్ 25 : కాంగ్రెసు పార్టీని పునః పటిష్టం చేసి, ప్రజలకు కాంగ్రెస్, ఆ పార్టీ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు జరిపేందుకుగాను మూడు మాసాలలో అనుబంధమాదానికి ఉద్దేశించిన 13 అంశాల ముమ్మర కార్యక్రమాన్ని జలోరాలో మూడు రోజులపాటు సమావేశం జరిపిన కాంగ్రెసు అగ్రనాయకులు రూపొందించారు.

కేంద్ర మంత్రులు శ్రీ కె. డి. మాలవ్యా, శ్రీ డి. పి. ధార్‌లు తయారు చేసిన పథకాలు ప్రాతిపదికపై రాజకీయ, ఆర్థిక పరిస్థితిపై విస్తృతంగా చర్చలు జరిపిన తరువాత ఈ కార్యక్రమం రూపొందించారు.

గ్రామాలలోని పేదలకు సరుసరి సౌకర్యాల కల్పనకు విడిగా సంస్థల ఏర్పాటు, హరిజనులు, భూమి లేని పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ, గుర్తింపబడిన ప్రాంతాలు, పట్టణాల కోసం ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ ఏర్పాట్లు చేయడం ఈ కార్యక్రమంలోని ప్రధానాంశాలు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ డి. కె. బారువా నిన్న ఈ శిబిరంలో చర్చను ముగింపజేస్తూ ఈ కార్యక్రమం ప్రకటించారు. ఈ చర్చలలో పాల్గొన్న నాయకులంతా ఈ కార్యక్రమం అమోదించారు.

ఈ శిబిరంలో జరిగిన చర్చలను గురించి నిన్న ఢిల్లీలో పత్రికలవారికి వివరించిన ఏ. ఐ. సి. సి. ప్రతినిధి, ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ ఏర్పాటుకు పథకాన్ని రూపొందించవలసిందిగా పరిశ్రమలు, సప్లయిల శాఖా మంత్రి శ్రీ టి. ఎ. పయ్‌ని ఆదేశించడం జరిగిందని చెప్పారు. దీని అమలు బాధ్యత కూడా ఆయనకు అప్పగింపబడింది. కొన్ని గుర్తింపబడిన ప్రాంతాల్లో, గుర్తింపబడిన ప్రత్యేక వర్గాలకు దశలవారీగా ఈ కార్యక్రమం అమలు జరుపుతారని, కొన్ని నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం కింద కు వస్తుందని ఏ. ఐ. సి. సి. ప్రతినిధి చెప్పారు.

వినియోగదారుల ప్రతిఘటన ఉద్యమాన్ని, అక్రమ నిల్వల వెలికితీత ఉద్యమాన్ని నిర్వహించాలని, బ్లాక్‌మార్కెట్‌దారులు, దొంగ రవాణాదారులపై నిఘాను కార్యక్రమాన్ని కొనసాగించాలని నాయకులు నిర్ణయించారు.

మురికివాడల నిర్మూలన చర్చలో భాగంగా గుర్తింపబడిన ప్రాంతాల్లో తక్కువ ఆదాయ వర్గాలకు గృహనిర్మాణమునకు కార్యక్రమం కూడా రూపొందించారు.

కాంగ్రెసువాదులు పారిశుధ్య ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని, దేశంలో కొత్తగా మురికివాడలు తలయెత్తకుండా చూడాలని కోరడం జరిగింది.

ఈ 13 అంశాల కార్యక్రమంలోని ఇతర ముఖ్యాంశాలు ఇవి :

ఈ ఏడాది అంతంలోగా అన్ని రాష్ట్రాలలోను పార్టీ కార్యకర్తలకు శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. 1975 ఫిబ్రవరి 15 నాటికి జిల్లాల స్థాయిలో కూడా వీటిని నిర్వహిస్తారు.

ప్రజాస్వామ్య రక్షణకుగాను కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయిలలో యువజన కాంగ్రెసు శిక్షణ శిబిరాలు, యువజన కాంగ్రెస్ సభలు నిర్వహిస్తారు. ఈ శిక్షణకు ఆదేశిస్తూతాలు కాంగ్రెసు అధ్యక్షుడు జారీ చేస్తారు.

అన్ని రాష్ట్రాలు, జిల్లాలలో వ్యవసాయ కార్మికులు మహాసభలు నిర్వహిస్తారు. వ్యవసాయ కార్మికులు, చిన్న రైతులు సహా గ్రామాలలోని పేద వర్గాలతో కూడిన సంస్థలు, ఏర్పాటుచేయాలని పార్టీ అగ్రనాయకులు నిర్ణయించారు. ఈ సంస్థ ఏర్పాటు ఉద్దేశంతో వ్యవసాయ కార్మికుల మహాసభలు ఏర్పాటు చేస్తున్నారు.

కాంగ్రెసు సేవాదళాల్లో ప్రస్తుతం ఉన్న లక్షమంది వలంటీర్ల సంఖ్యను అయిదు లక్షలు చేసే లక్ష్యంతో ఈ సేవాదళాలను పటిష్టం చేస్తారు.

1975 ఫిబ్రవరి నాటికి హరిజనులు, గ్రామీణ ప్రాంతంలోని భూమి లేని కార్మికులకు ఇళ్ల స్థలాల సంపిణికి ముమ్మర కార్యక్రమం నిర్వహిస్తారు.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, గ్రామాలలోని ఇతర బీద వర్గాలకు సరళతి సహాయం అందజేయడానికి ప్రత్యేక ఏజన్సీలను ఏర్పాటు చేస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇలాంటి పథకం విజయవంతమైన దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారు.

బీద విద్యార్థులకు ఉపకార వేతనాలను పెంచుతారు.

వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ప్రజలను సంఘటితం చేయడంలో కాంగ్రెస్ వాదులు, ముఖ్యంగా యువజన కార్యకర్తలు ప్రముఖ పాత్ర నిర్వహించేట్లు చేస్తారు.

పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలలో కాంగ్రెస్, దాని అనుబంధ సంస్థలు ప్రముఖ పాత్ర వహించేట్లు చేయాలని తలపెట్టారు.

తోగడ తమిళనాడులో ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు అమలుజరిపారు. ఇందుకు సంబంధించి అఖిలభారత ప్రాతిపదికపై కార్యక్రమం రూపొందించవలసిందిగా శ్రీ సి. సుబ్రహ్మణ్యాన్ని కోరారు.

జలోరాలో మూడు రోజులపాటు జరిగిన ఈ శిబిరంలో 100 మందికి పైగా కాంగ్రెస్ నాయకులు హాజరైనారు. ఆంధ్ర, ఒరిస్సా, కాశ్మీర్, కర్నాటక ముఖ్యమంత్రులు మాత్రం ఈ శిబిరానికి హాజరు కాలేక పోయారు.

బీహారు ఆందోళనకు ప్రతిగా కృతనిశ్చయంతో పోరాటం

—కాంగ్రెసు అగ్రనాయకుల నిర్ణయం

న్యూఢిల్లీ, నవంబరు 25 : సరోరాలో మూడు రోజులు రహస్యంగా సమావేశం జరిపిన కాంగ్రెసు అగ్రనాయకులు, బీహారులోని ఆందోళనకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని కొనసాగించడానికి మాత్రమే కాకుండా అచంచలమైన దీక్షతో కృతనిశ్చయంతో, "పోరాటం" జరపాలని కూడా నిర్ణయించారు.

ఈ పోరాటంలో, దేశ రాజకీయ జీవనంలోని, అన్ని ప్రజాస్వామిక, ప్రగతిశీల శక్తుల మద్దతును కూడా వారు తీసుకొనబోతున్నారు.

ప్రమాదంలో పడింది, బీహారు అసెంబ్లీ భవిష్యత్తు మాత్రమే కాదని, మొత్తం ప్రజాస్వామిక వ్యవస్థకే ముప్పు దాపురించిందనీ, ఈ అగ్ర నాయకులు తీర్మానానికి వచ్చారు.

దేశ రాజకీయ పరిస్థితిపై తాను తయారు చేసిన 12 పుటల పత్రంలో, చర్చ తీరు తెన్నులు కేంద్రమంత్రి శ్రీ కె. డి. మాలవ్యా, రూపొందించారు. శ్రీ జయప్రకాష్‌నారాయణ్ నినాదం "పార్టీ రహిత ప్రజాస్వామ్యం" అనే దానిలో, వెనుక భారతీయ ఫాసిజం దాగొని ఉందని శ్రీ మాలవ్యా అభిప్రాయపడ్డారు. ఈ శక్తులు చాలా బాగా వ్యవస్థీకృతం అయివున్నవనీ, ప్రజాస్వామ్య సంస్థలను నాశనం చేసి, తమ భయానక పాలనను తెచ్చిపెట్టడానికి సంసిద్ధంగా ఉన్నవనీ, శ్రీ మాలవ్యా అభిప్రాయపడ్డారు.

"ప్రజాస్వామ్య పవిత్ర వ్యవస్థపై జరిగే ఈ దాడిని నడిపే శక్తులు జనసంఘం, ఆర్. ఎస్. ఎస్., అనంద్‌మార్గ్‌లు" అని ఆయన ఆరోపించి, "దీని ఫలితం తేటతెల్లమే. ధనిక వర్గాల పచ్చి నియంతృత్వం ఏర్పడుతోంది" అని ఆయన హెచ్చరిక చేశారు.

బీహారు పరిస్థితిని గురించి దేశం మొత్తం దృష్టిలో ఉంచుకుని, ఆ పత్రంలోనే ఈ క్రింది విధంగా పేర్కొనబడింది.:

"మొత్తం ప్రజాస్వామిక వ్యవస్థ పూగిసలాట స్థితిలో పడింది. ప్రజాస్వామిక సంస్థలు వ్యవహరించే పరిధిలో సాంఘిక, ఆర్థిక పరివర్తనం సాగగలదా? లేక రాజ్యాంగ విరుద్ధ పద్ధతుల ద్వారా యీ పరివర్తనను అటంకపరచటంలో స్వార్థపరాయణ వర్గాలు కృతకృత్యం అవుతవా అనేది ప్రధాన, మౌలిక సమస్యగా ఉన్నది అని ఆ పత్రంలో పేర్కొన్నారు.

సమావేశాన్ని ప్రారంభించిన ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, "ఇది ఇద్దరు వ్యక్తుల మధ్య పోరాటం కాదు. మౌలిక విధానాలకు సంబంధించిన సమస్యలపై పోరాటం" అని పేర్కొనటం ద్వారా చర్చలు జరగవలసిన దోరణిని, ప్రధానమంత్రి వ్యక్తం చేశారు.

హౌరా—మద్రాసు జనతా ఆర్.ఎస్.ఎస్. బోగీ దగ్ధం

హైదరాబాదు, నవంబరు 25 : నెం.37 హౌరా—మద్రాసు జనతాఎక్స్‌ప్రెస్ రైలు బండిలోని ఆర్. ఎం. ఎస్. బోగీ నిన్న దక్షిణ మధ్యరైల్వేలోని విజయవాడ డివిజన్‌లోని గూడూరు స్టేషన్‌కు సమీపిస్తుండగా మధ్యాహ్నం 3 గం. 47 వి. లకు నిప్పంటుకుని కాలిపోయింది.

నిప్పంటుకొన్నట్లు చూడగానే రైలును ఆపివేసి, ఆర్. ఎం. ఎస్. బోగీని వేరుచేసి గూడూరు స్టేషన్‌కి తీసుకొని వెళ్లటం జరిగింది. మంటలను, సాయంత్రం 5 గంటలకు ఆర్పివేశారు అని దక్షిణ మధ్యరైల్వే ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేసింది.

ఎవ్వరూ గాయపడలేదని కూడా అందులో తెలిపారు.

అత్యవసర వస్తువుల సేకరణ పంపిణీ : చట్టంక్రింద కేంద్రం నిర్వహించే సూచన

న్యూఢిల్లీ, నవంబరు 25 : అత్యవసర వస్తువుల చట్టం క్రింద, అత్యవసర వస్తువుల సేకరణ, పంపిణీజరిపే విషయమై కేంద్ర ప్రభుత్వం, తీవ్రంగా ఆలోచిస్తున్నదని, పరిశ్రమలు,సప్లయిశాఖామంత్రి శ్రీ ఏ. సి.జార్జి, నిన్నక్కడ తెలిపారు.

ఈ ప్రతిపాదనవిషయమై అభిప్రాయాలు తెలియ జేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖలు వ్రాయటం జరిగిందని, విలేకరులకు ఆయన తెలియ జేశారు. రాష్ట్రాలనుంచి అభిప్రాయాలు అందిన దరిమిలా, ఆహార మంత్రుల సదస్సు ఇందుకు ఒక పథకాన్ని చర్చించి ఖరారు చేసే నిమిత్తం త్వరలో ఏర్పాటు చేయబడుతుందని శ్రీ జార్జి వివరించారు.

కడచిన ఏడాది సిమెంటు, కాగితం పంపిణీకి మంజూరు చేసిన "సోల్ ఏజెన్సీ"లనుఅవి "బినామీ" వ్యవహారాలనే అనుమానంకలగడం రద్దు చేయటం జరిగిందని ఆయన వెల్లడించారు.

కొరతగా ఉన్న యీ రెండు వస్తువుల పంపిణీ ఇప్పుడు మెరుగయింది అన్నారు.

వనస్పతి ఉత్పత్తి తగ్గుదల: మంత్రివివరణ

న్యూఢిల్లీ, నవంబరు 25: ముడినూనె ధర పెరుగుదలవల్ల వనస్పతి ఉత్పత్తి 3.75 లక్షల టన్నులు మాత్రమే అయిందని నేడు లోకసభలో వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ షానవాజఖాన్ చెప్పారు. ఈ ఫ్యాక్టరీల ఉత్పాదక శక్తి 12.35 లక్షల టన్నులు కాగా 17.13 లక్షల టన్నుల ఉత్పత్తికి లైసెన్సులు ఇచ్చారు.

హిందుస్థాన్ లివర్ కంపెనీ తన ఉత్పత్తిని వనస్పతినుంచి మార్గరైన్‌కు మళ్ళిస్తోందాలని శ్రీ ఎస్.ఎం. బెనర్జీ (సి.పి.ఐ.) ప్రశ్నించగా అవసరమైతే కంపెనీ వనస్పతి ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొనడానికి ప్రభుత్వం సంకోచించదని మంత్రి చెప్పారు.

హిందూస్థాన్ లివర్ కంపెనీ మీరట్ డిపో నుంచి 36 వేల వనస్పతి డబ్బాలు స్వాధీనం చేసికొన్నదా అన్న ప్రశ్నకు మంత్రి ఈ విషయం కోర్టులో ఉన్నదని చెప్పారు.

వనస్పతి ఉత్పత్తికి ఉపయోగించే తాటి నూనె 3 వేల టన్నులు దిగుమతి చేసికొన్నామనీ, ఎక్సైజు వారిఉత్తర్వు లేక యీ నూనె కొన్ని నెలలుగా రేవులలో నిల్వ ఉండిపోయిందనీ ఒక సభ్యుడు చెప్పగా మంత్రి అది నిజమే అన్నారు.

మరో సభ్యుని ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ప్రభుత్వం ఇదివరలో మూరిరిగా వనస్పతి ఉత్పత్తికి దిగుమతి చేసిన నూనెను సరఫరా చేయడం లేదన్నారు.

వనస్పతి ఫ్యాక్టరీలను మూసివేసిన తర్వాత వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసికొన్నదనీ, ఇందువల్ల ఉత్పత్తి పెరుగలేదనీ శ్రీ ఖాన్ అన్నారు. గత నాలుగు నెలలలో 1.65 లక్షల టన్నులు అవసరం కాగా 78 వేల టన్నులు ఉత్పత్తి అయింది.

పార్లమెంటుపై ఘెరావోకు జె. పి. ప్రతిపాదన: విద్యార్థి యువజన సమావేశం ఆమోదం

జయప్రకాశ్‌తో బి.ఎల్.డి. నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 25 : భారతీయ లోక్‌దల్ అధ్యక్షుడు శ్రీ చౌదురిచరణ్‌సింగ్, తన పార్టీ సీనియర్ సహచరులు శ్రీ పీలుమోడి శ్రీ రాజనారాయన్, శ్రీ బిజుపట్నాయక్‌లతో కలసి, నిన్న సాయంత్రం ఇక్కడ శ్రీ జయప్రకాశ్ నారాయన్‌తో 90 నిమిషాల పేపు సమావేశం జరిపారు.

బీహార్ ప్రస్తుత ఆందోళనను ఉధృతం చేయాలని, ఇతర రాష్ట్రాలలో ఆందోళన ప్రారంభించాలని శ్రీ జయప్రకాశ్ సూచించినట్టు తెలుస్తోంది.

జ్యోతిర్మయిబాసు సూచన

న్యూఢిల్లీ, నవంబరు 25 : దిగుమతుల లైసెన్సులు కుంభకోణానికి సంబంధించిన సమస్యలపై చర్చకు లోకసభ రహస్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ జ్యోతిర్మయి బాసు (మార్క్సిస్టు) ప్రధాన మంత్రికి వ్రాసిన ఒక లేఖలో సూచించారు.

కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీతుల్ మోహన్‌రామ్ ప్రభృతులపై సి. బి. ఐ.వాళ్లు చేసిన నేరారోపణ పత్రాన్నిబట్టి ఒక మంత్రి సహా మరి కొందరి జోక్యం కూడా ఉందనితాను అనుమానిస్తున్నానని, అందువల్ల ఇది లోక్‌సభ సభ్యులకు సంబంధించినది కనుక, దీనిని సభ చర్చించాలని ఆయన తమ లేఖలో అన్నారు.

న్యూఢిల్లీ, నవంబరు 25 : ఎన్నికల సంస్కరణలు జరపాలనీ, రాజకీయ అవినీతిని అంత మొందించాలనీ, బీహారు అసెంబ్లీనిరద్దు చేయాలనీ యీ కోర్కెలకు మద్దతుగా 10 లక్షల మంది ప్రజలు పార్లమెంటును ఒకరోజు ఘెరావో చేసి ప్రత్యక్ష చర్యకు దిగాలని శ్రీ జయప్రకాశ్‌నారాయన్ చేసిన ప్రతిపాదనను, అఖిల భారత విద్యార్థి, యువజన నాయకుల సమావేశం నిన్న ఇక్కడ ఆమోదించింది.

నిన్నటితో యీ రెండు రోజుల సమావేశం ముగిసింది.

విద్యార్థులు, యువజనులు, మొత్తం ప్రజల సంయుక్త కార్యాచరణకు వివిధ ప్రతిపక్షాలతో సంప్రతించడం ద్వారా, మార్గదర్శకత్వం వహించటానికి జాతీయ సమన్వయ కమిటీ ఒకటి యీ సమావేశం ఏర్పాటు చేసింది.

చక్కెర పరిశ్రమ

న్యూఢిల్లీ, నవంబరు 25 : బీట్‌రూట్ నుంచి చక్కెర ఉత్పత్తికి చక్కెర పరిశ్రమను ప్రోత్సాహకాల మంజూరు అవసరం మొదలైన అంశాలు పరిశీలించడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించిందని వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ షానవాజఖాన్ నేడు లోకసభలో తెలిపారు.

యువతులను మభ్యపెట్టి బొంబాయి తీసుకువెళ్లి వ్యభిచారవృత్తిలో దింపుతున్న స్త్రీ అరెస్టు

ఏలూరు, నవంబర్ 25 : ఏలూరు నుండి బొంబాయికి యువతులను మభ్యపెట్టి తీసుకువెళ్లి వ్యభిచార వృత్తిలోకి దింపుతున్న చంద్రాబాయి అనే యువతిని నేర పరిశోధక శాఖ విభాగంవారు బొంబాయిలో అరెస్టు చేసి ఏలూరు తీసుకురాగా మేజస్ట్రేట్ ఆమెను 15 రోజులు రిమాండ్‌కు పంపారు.

ఏలూరు పరిసరాలు ఆ పరిసర గ్రామాలకు చెందిన సరోజిని, దానరి నాగేశ్వరమ్మ, జాన్సీ, శృంగారం అనే సలుగురు అవివాహిత యువతులను ఏలూరులో ఏజంట్లుగా వ్యవహరించే గెడ్డం సుగుణమ్మ, ఆనెం పుల్లయ్య, షేక్ అహమ్మద్ అనబడే బాబా అనే వారల నుండి ఒక్కొక్కరికి వెయ్యి, లేక 900 రూపాయలు చొప్పున కొనుగోలు చేసి లక్ష్మణరావు అనే వ్యక్తి సహాయంతో బొంబాయి రప్పించి అచట వారిని వ్యభిచార వృత్తిలోనికి దింపుటలో చంద్రాబాయిపై నేరం ఆరోపించబడింది.

ఏలూరునుండి సాగుతున్న ఆడపిల్లల అక్రమ వ్యాపారం వ్యవహారాన్ని మొదటి సారిగా గత మేనెలలో ఆంధ్రప్రతికలో ప్రచురించబడింది. అందుపై స్థానిక పోలీసులు దర్యాప్తు ప్రారంభించి, రాష్ట్ర నేర పరిశోధక విభాగానికి అప్పగించగా వారు డి. ఎస్. పి. శ్రీ ఉమామహేశ్వరరావు ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. అనంతరావుల సహకారంలో ఈ నెల 20, 21వ తేదీలలో బొంబాయిలో వ్యభిచార గృహాలపై దాడి చేసి చంద్రాబాయిని అరెస్టు చేశారు. పై నలుగురు ఆడపిల్లలలో మొదటి ఇద్దరిని గత మార్చి చివరి వారంలోను, తరువాతి ఇద్దరిని గత జనవరి మొదటి వారంలోను ఏలూరులోని ఏజెంట్లు బొంబాయిలో మంచి ఉద్యోగాలు దొరుకుతాయని నమ్మించి చంద్రాబాయికి అమ్మివేశారు. సరోజిని, శృంగారం మాత్రం ఏప్రిల్ నెలలో అక్కడి నుండి తప్పించుకొని ఏలూరు వచ్చారు. డి. ఐ. జి. శ్రీ శ్రీనివాస్, ఎస్. పి. టి. జగన్మోహన్ పర్యవేక్షణలో సాగిన ఈ దర్యాప్తులో ఇదివరకే ఈ రకంగా సూర్యకాంతం అనే ఒక ఏజెంటు సహకారంతో కర్రా భిమ్మ అనే అవివాహితను మభ్యపెట్టి వెయ్యి రూపాయలకు కొనుగోలు చేసిన చంపాబాయి (అల్లు మల్లమ్మ) అనే బొంబాయి స్త్రీని కూడా అక్టోబరు 10వ తేదీన అరెస్టు చేసి ఉన్నారు. (స్వ.వి.)

అమృతలాల్ చటర్జీ మృతి :

కలకత్తా, నవంబరు 25: పశ్చిమబెంగాల్ స్వాతంత్ర్య యోధుల సంఘం అధ్యక్షుడు శ్రీ అమృతలాల్ చటర్జీ గుండెపోటు వల్ల నేటి ఉదయం ఇక్కడ మరణించారు.

మీరి వయస్సు 79 సంవత్సరాలు. శ్రీ చటర్జీ మహాత్మా గాంధికి సన్నిహిత మిత్రుడు.

రాజకీయ నాయకుడను కాలేను: జయప్రకాశ్ ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 25 : సంఘటిత రాజకీయ పార్టీకి దేనికీ తాము నాయకత్వం వహించలేమని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయన్ నేడిక్కడ రాజకీయ నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ప్రకటించారు.

ప్రస్తుత పరిస్థితిలో ఏదయినా జరిగి వుండాలంటే, అందుకు కారణం తాము ఏ రాజకీయ పార్టీకి చెందక పోవడమేనని ఆయన చెప్పారు. రాజకీయ పార్టీల సంఘటనలో భాగస్వామిగా తాము ప్రజా ఉద్యమాన్ని చూడడం లేదనీ, ప్రజా ఉద్యమంలో రాజకీయ పార్టీలు భాగమనీ ఆయన అన్నారు.

ఈ సమావేశానికి భారతీయ లోక్‌దల్ అధ్యక్షుడు శ్రీ చరన్‌సింగ్ అధ్యక్షతవహిస్తూ సంఘటిత రాజకీయ పార్టీకి నాయకత్వం వహించవలసినదిగా శ్రీజయప్రకాష్‌నుకోరారు.

"ఇప్పుడు నేను చేస్తున్న పనినే కొనసాగిస్తాను. ఒక వేళ నేను సంఘటిత పార్టీ నాయకుడనయినా, అది తేలికకాదు. అప్పుడు నన్ను నేనే పరిమితం చేసుకున్నవాడినయిపోతాను. అంటే పార్టీలను సంఘటితపరచడంలో నేను నా పాత్ర నిర్వహించగలనే కాని శ్రీ చరన్ సింగ్ కోరిన విధంగా మాత్రం వ్యవహరించలేను" అని శ్రీ జయప్రకాష్ చెప్పారు.

సమావేశానికి పలువురు ప్రతిపక్ష నాయకులు హాజరయ్యారు. వీరిలో శ్రీయుతులు మొరార్జీదేశాయ్, అటల్ బిహారివాజ్‌పాయ్, ఎస్. ఎన్. మిశ్రా, అశోక్‌మెహతా, పిలూమోడి, రాజ్‌నారాయన్, మధులిమటయే, మధుదండావతే, ఎస్. జి. గోరే, త్రిదిబ్‌చౌధురి ఉన్నారు.

దేశంలో తులనాత్మక పార్టీ విధానం అవసరాన్ని గురించి కూడా శ్రీ జయప్రకాష్ పేర్కొన్నారు. దీనివల్ల అధికార పక్షంపై ఆధిపత్యం ఏర్పడగలదన్నారు.

బీహార్‌లోని పరిణామాలను, తాము పర్యటించిన ఇతర రాష్ట్రాలలో దీని ప్రభావాన్ని వివరిస్తూ, అనేక సంవత్సరాలుగా తమ అనుభవాన్ని బట్టి చూస్తే, ప్రజలు తమ సమస్యలపై పోరాడటం కన్నా మార్గాంతరం లేదన్నారు తమ సమస్యలపై పోరాడడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారనీ, అయితే ఉద్యమంగాని, పోరాటంగాని శాంతియుతంగా సాగాలనీ అన్నారు.

గుజరాత్‌లో మాదిరిగా విద్యార్థుల శక్తిని సమీకరించాలనీ, దేశపాలే ఈ శక్తి నశించి పోతుందనీ అన్నారు. శాంతియుత ఆందోళనకు పరికరాలుగా వుండే ఈ శక్తులు ఏదో ఒక సమయంలో విజృంభించడం కాక, ఇవి శాశ్వతంగా అప్రమత్తతతో వుండాలన్నారు.

నైతిక విలువల పునరుద్ధరణ ఒక్కటే శరణ్యం: కామరాజ్ ప్రకటన

మధురై, నవంబరు 25: భ్రష్టుడు దేశానికి కావలసింది పెరుగుతున్న అవినీతి భయంకరమైన నిష్క్రియం కాదని, నైతిక విలువలను స్థిరపరచే విప్లవమనీ ఈ నైతిక విలువల పెల్లుబుకుతూ మాత్రమే మన స్వాతంత్ర్యానికి అర్థం ఏర్పడగలదనీ మాజీ కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ చెప్పారు.

స్థానిక తమిళ దినపత్రిక "తైది" ప్రభుత్వ వార్షికోత్సవ సభలో శ్రీ కామరాజ్ మాట్లాడుతూ, పై నుంచి కిందివరకు అవినీతి ప్రబలి పోయిందనీ, నైతిక విలువలను భ్రష్టుపట్టించి, వాటిని ప్రజలలో గట్టిగా అమలు చేయడం రాజకీయ నాయకుల కర్తవ్యమనీ, ఈ విషయంలో లేడియో, సినిమా కూడా మంచి పాత్రను నిర్వహించగలవనీ అన్నారు. దేశంలో జరిగే సంఘటనలను సరించి ఈ రెండూ యదార్థాలను చిత్రించాలన్నారు. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న లేడియో యదార్థాలు చెప్పాలే కాని ప్రభుత్వ ప్రచార సాధనం కారాదన్నారు.

కృష్ణా, గోదావరి నదులను కలపాలి

గంగా, కావేరి నదులను కలపడానికి బృహత్తర పథకం వేయడానికి మాదిరిగా కృష్ణా గోదావరి నదులను కలపడానికి శీఘ్ర చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలు రేపని శ్రీ కామరాజ్ అన్నారు.

అన్ని పార్టీల నాయకులు కలిసి కూర్చుని ప్రస్తుత వోటింగ్ పద్ధతి సరియైనదా, కాదా అనే విషయాన్ని పరిశీలించాలని ఆయన కోరారు. దేశ సార్వత్రిక ఎన్నికలు జరిగాయనీ, ప్రతి ఎన్నికల తర్వాత ఎన్నికల నట్టాలతో కనుగొన్న తప్పులను సరిదిద్దాలని అన్నారు. ఇకముందు డబ్బు గలవారు మాత్రం ఎన్నికలకు నిజబడే పరిస్థితి ఏర్పడుతోందన్నారు. పొగర్లు, రవాణా భర్చులపై పరిమితిని విధించాలనీ, అలంకరణల వంటి అనవసరపు ఖర్చులను తీసివేయాలనీ శ్రీ కామరాజ్ సూచించారు.

వైద్య నిపుణులరాక!

చర్మ వ్యాధులు, ఆస్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధ వైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి.) (ఇండి) (ఎమ్. ఎం. పి.) క్రింది కేంద్రములకు ప్రతి నెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చలు, మేహమచ్చలు, నపుంసకత్వం, ఆస్మా, దగ్గు, రొమ్ముపడిశం, నరముల బలహీనత, ధాతు బలహీనత, జీవిత సుఖంలేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదించు వేళలు: ఉ. 8 నుండి 12, సా. 2 నుండి 4 వరకు
సంప్రదించుటకు ఫీజు రు. 3—00.

26 నవంబరు	ఒంగోలు	— హోటల్ అబిలాష్, మెయిన్‌రోడ్.
27	నెల్లూరు	— శ్రీ కోమల లాడ్జి, బి. జి. వీధి.
28	తిరుపతి	— హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ సమీపం.
29	చిత్తూరు	— ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI, PALANI-624601(Tamilana du.)

భారత్, పాక్‌ల మధ్య చర్చలలో ప్రతిష్టంభన

న్యూఢిల్లీ, నవంబరు 25 : భారత్, పాక్‌ల మధ్య విమాన స

కోరమండల్ ప్యారీ కం. పెనీల ఆధ్వర్యాన పెదముద్దాలిలో రైతు జనోత్సవం

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, నవంబరు 25 : గుడివాడకు 7 మైళ్లలో ఉన్న పెదముద్దాలి గ్రామంలో కోరమాండల్ ఎరువుల ఉత్పత్తి సంస్థ, దాని ఎంగి పేరిందు, ఇ. ఐ. డి. ప్యారీ కంపెనీవారు 'రైతు ఉత్సవము' అను ఎడ్లబండ్లను ఏర్పాటు చేశారు.

తొలి ఎడ్లబండ్లను పిన్నమనేని వ్యవసాయక శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎమ్మనూరు అధ్యక్షత హాజరయారు.

శ్రీయుతులు గ్రసాద్ (కోరమాండల్ లిమిటెడ్ మార్కెటింగ్ ఆఫీసరు), ఇ. ఐ. డి. ప్యారీ కంపెనీ రీజినల్ అధికారి శ్రీ ఎ. బి. ప్రకాశరావు ప్రభృతులు మాట్లాడారు. ఈ సమస్యలు చేసి మొదలు అయ్యే దాళ్వాలో రైతాంగమునకు అనేక దిగుబడి యిచ్చు సాంకేతిక పరిజ్ఞానాలు, వాటికి గల కారణాలు, ఏ ఏ ఎరువులు ఉపయోగించాలో వివరించారు.

పెనుముద్దాలి గ్రామ సర్పంచ్ శ్రీ జానాల్కి భాస్కరరావు వ్యవసాయానికి సమయానికి నీరు, ఎరువులు లభించక రైతులు ఇక్కట్లను వివరించారు. ఈ యిబ్బందులను ఎదుర్కొనుటకై రైతు సంఘాలు ఆవశ్యకమన్నారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఉప్పులూరి ప్రసంగిస్తూ, ఈ దాళ్వా కాలములో తక్కువ కాలంలో ఫలితాన్ని యిచ్చు అధిక దిగుబడి సంగరాలైన జయ, పత్తి, ఆర్. సి. 1444 మొదలగు వాటిని గురించి, ఏటికి వేయవలసిన ఎరువులు, వీరుకొనవలసిన జాగ్రత్తలు సాధారణంగా ఈ సమస్యలు హాజరయిన రైతులకు వివరించారు.

గుడివాడ సమితి బి.డి.ఓ. శ్రీ పి. జి. అప్పారావు మాట్లాడుతూ రైతులకు ఇచ్చే ఎరువులు సమానంలో ఒకే పద్ధతిగా యివ్వ అన్నారు.

కోరమాండల్, ఇ. ఐ. డి. ప్యారీ కంపెనీ ప్రతినిధులైన శ్రీ గ్రసాద్, శ్రీ దివాకర్ల (సన్న— జనాలు రూపంలో వచ్చిన రైతులకు చక్కని సంపాలు యిచ్చారు. ఈ దాళ్వా కాలంలో ఆర్.సి. 1444, జయ, నెల్లి, రత్న, ఆర్. సి. 4—14 మొదలగు పొట్టి వరి వంగడాలు అనేక దిగుబడి యివ్వటమే కాకుండా, తక్కువ కాలంలో పంటకు వస్తుందని వివరించారు.

తరువాత ఎరువుల వాడకంపై ఈ సంస్థల వారు ఫిల్మ్ చూపించారు.

మి మి న రీ

"మోడీ యంత్రములు లక్ష్యం రెస్టోలు" కాబట్టి మీరుకూడా ఒక దప్పి ప్రయత్నించి సంతృప్తి కలుగండి. పందొమ్మిది సంవత్సరాల తేడులు, డ్రిల్లింగులు, షేపర్లు, పాకేసాలు, గ్రైండర్లు, పాలిషర్లు, మోటార్లు, పట్టు, షిరింగులు, అర్క్ వ్యాస్ వెల్డింగ్ సెట్లు, స్పాట్‌వెల్డర్లు, కంప్రెషర్లు, స్క్రైబ్రెసెస్, సామిల్లులు మా వద్ద సంసిద్ధంగా దొరకగలవు మిక్కిలి తక్కువ ధరలు, అయుదు దోంద్ల పూచీ షిరూపస్, హైర్‌పర్చేస్ విధానము కూడా వెంటనే ఏర్పాటు చేయగలము. 28/E/5, పోస్టుఆఫీసు వీధి, మద్రాసు—1.

ప్రేమపూరిత సంస్మరణ

మూదల వెంకటేశ్వరరావు, తెనాలి.

(జననం: 15—11—1939)
(మరణం: 26—11—1973)

నిరుడు ఈ రోజున హటాత్తుగా మమ్ములను వదలి దైవసన్నిధికి చేరిన నిన్ను, మరువలేక, మరవరాక మనసార, ప్రేమమీద, కన్నీరుదేర, తలచుకొంటూ వున్న—

నీ తండ్రి రాఘవయ్య, భార్య ద్వారక, కుమార్తె అనుపమ, నీ అన్నయ్య నరసింహారావు, కామధురుడులు, సుబ్బారావు, సురేష్‌బాబు, మేనల్లుళ్లు, రామారావు., ప్రసాద్, నీ సోదరి కన్నపూర్ణ, బావ కోటయ్య, నీ బంధువర్గము, శ్రేయోభిలాషులు—

నీ కృషి ఫలితమైన
శ్రీ లక్ష్మీ టింబర్ డిపో, మద్రాసు—4&5
శ్రీ లక్ష్మీ ట్రేడ్ వుడ్స్, మద్రాసు—5.

పరిశ్రమలలో దేవస్థానం నిధులను పెట్టుబడి పెట్టే సమస్య

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 25: "దేవస్థానాల నిధులు పరిశ్రమలలో పెట్టుబడి పెట్టాలని అనే భావన ఇటీవల రాజకీయ నాయకులలో ఎక్కువగా కలుగుతూ వుండడం జరుగుతోంది. దేవస్థానాల నిధులు అంటే నిజానికి అవి భక్తులు చెల్లించిన నిధులు. ఈ నిధులు ఆధ్యాత్మిక చింతన ప్రచారానికి, మన ప్రాచీన విలువల విస్తరణకు వినియోగ పడాలి. ఒక వేళ పరిశ్రమలలో ఈ నిధులు లాభం కోసం పెట్టుబడి పెట్టదలచినా హిందూ ధర్మ ప్రచారానికి, దీనజన ఉద్ధరణకు సహాయం పడే పరిశ్రమలలో పెట్టుబడి పెట్టడం ఆవశ్యం" అని ప్రముఖ ఆధ్యాత్మిక తత్వ ప్రచారకులలోనూ శ్రీ త్రిదండి రామానుజీయర్ స్వాములు నాలు మొన్న ఉదయం శ్రీ సింహాచలం దేవస్థానం నాలు సర్వరథం ఒక సభలో ప్రసంగిస్తూ, అభిప్రాయపడ్డారు.

త్రిదండి రామానుజీయర్లు స్వాములవారు ఇంకా ఇలా అన్నారు: "మన ప్రాచీన ధర్మ శాస్త్రాలను తెలియజేసే అనేక సంస్కృత గ్రంథాలూ, ప్రాచీనులు వ్రాసిన అనేక ఉద్గ్రంథాలు చెదలకి తద్వారా నేయడానికి దేవస్థానాల పూనుకోవచ్చు. దేవస్థానాలు ఈ కార్యక్రమాలు సాగించడానికి ముద్రణా లయాలు స్థాపించవచ్చు. ఇటువంటి పరిశ్రమలో పెట్టుబడి పెట్టడం వలన ఇటు ఒక సద్ప్రయోజనం, అటు పదిమందికి జీవనోపాధి కూడా కలుగుతుంది. ఇదికాక దేవస్థానాలు గృహ నిర్మాణాలు కూడా సాగించవచ్చు. నగరి సౌకర్యం లేక అనేక సామాన్య కుటుంబీకులు మరి బాధలు పడుతున్నారు. దేవస్థానాల నిధులలో గృహాలు నిర్మించి అద్దెకి ఇవ్వవచ్చు. భైరవ సేవకు కావలసిన వస్తువులు తయారు చేయడానికి అనేక కుటీర పరిశ్రమలు స్థాపించవచ్చు. వాటికి కూడా దేవస్థానాల నిధులు పెట్టుబడి పెట్టవచ్చు" అని శ్రీ స్వామిజీ అన్నారు.

సమావేశం ప్రారంభంలో సర్వశ్రీయులు సభ్యులు శ్రీ పి. వి. జి. రాజు ప్రసంగిస్తూ దేవస్థానాల నిధులలో పది శాతం (10%) పరిశ్రమలలో పెట్టుబడి పెట్టాలి అనే నియమం వుండాలని సూచించారు. తరువాత దేవాదాయ శాఖ మంత్రి శ్రీ పాగి సూర్యనారాయణరాజా ప్రసంగిస్తూ, ప్రస్తుత నిబంధనల ప్రకారం దేవస్థానాల నిధులు పరిశ్రమలతో పెట్టుబడి పెట్టడానికి అవకాశం లేదు అన్నారు. ప్రభుత్వం హామీ వుంటే పరిశ్రమలకి దేవస్థానాల నిధులు అప్పుగా ఈయడానికి మాత్రమే అవకాశం వుంది అని మంత్రి అన్నారు.

శ్రీ సింహాచలం దేవస్థానం నారు, సింహాచలం దేవస్థానం నారు రు. 21,000 వ్యయంతో నిర్మించిన "సింహద్వారం"కి సమీప్త ఉదయం అన్నదానం మహోత్సవం జరిగింది. ఈ సింహద్వార నిర్మాణం సాగించిన శ్రీ బుడత సూర్యారావుని సభలో సత్కరించారు. దేవస్థానం ట్రస్టుబోర్డు మెంబరు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ స్వాగత వచనాలు పలికారు. మరొక మెంబరు అనంతరామన్ (రాష్ట్ర ప్రభుత్వ మాజీ సచివుడు కార్యదర్శి) వందన సమర్పణ గావించారు.

—:o:—

చెరకు ధర రు. 150 గా నిర్ణయించాలి

విజయవాడ, నవంబరు 25 : చెరకు టన్నుకు రు. 150 లేదు యిచ్చే వరకు చెరకు ఆడడం ప్రారంభించరాదని విజయవాడ సహకార పరిశ్రమల కర్మాగార సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎం. ఎస్. రాజాబాబు అధ్యక్షత వహించారు. ధర విషయమై ప్రభుత్వం పట్టుకు ప్రతినిధి వర్గాన్ని పంపవలసిందిగా అధికారులు సూచించారు. (స్వ.వి.)

అమెరికన్లు హిందువులుగా— హిందువులు హిప్పీలుగా మార్పు

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్నం, నవంబరు 25: "ఈ మధ్య అమెరికానుంచి వచ్చిన ఒక హరేరామ హరే కృష్ణ బృందం వారిని చూడడం తటస్థించింది. అందులో అనేకమంది అమెరికను యువకులు ధవళ వస్త్రాలు ధరించి మన హిందూ సాంప్రదాయానికి అనుగుణంగా ఆచార వ్యవహారాలను పాటిస్తూ, ఆధ్యాత్మిక జీవితాన్నిగడుపుతున్నారు. మన హిందూ సాంప్రదాయానికి, నిర్మల జీవితానికి అమెరికన్ యువకులు ఈ విధంగా ఆకర్షించబడుతూ వుంటే, మరొకవంపు మన యువకులు జుట్టూ చెంపలు దుబ్బుగా పెంచుకుని హిప్పీలుగా తయారు అవుతున్నారు. ఈ వెర్రి ఎంతవరకూ వెళ్ళిందంటే, మాలో అనేక మంది ఎం. ఎస్. ఎ. లు, ఎం. పి. లే కాక, కొందరు మంత్రులు కూడా హిప్పీలులాగా తయారవుతూవుండడం నన్ను ఆశ్చర్యపరుస్తున్నది." అని ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ దేవాదాయ శాఖమంత్రి రాజా శ్రీ పాగి సూర్యనారాయణరాజాగారు అన్నారు. సభా వేదిక పై వున్న త్రిదండి రామానుజీయర్ స్వామి వారు, మాజీ మంత్రి శ్రీ సి.వి.జి. రాజు, రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ అనంతరామన్, సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యులు శ్రీ ద్రోణంరాజు సత్యనారాయణ మంత్రిగారి ప్రసంగానికి మంద హాసం చేశారు.

—:o:—

నెల్లూరులో స్పాట్ వాల్యుయేషన్

నెల్లూరు, నవంబరు 25 : ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షల స్పాట్‌వాల్యుయేషన్ యిక్కడ ప్రశాంతంగా సాగిపోతోంది.

డి. ఎస్. ఎస్. ఎస్. సి. నెల్లూరు స్పాట్ వాల్యుయేషన్ కేంద్రంకు చెందిన అసిస్టెంట్ ఎగ్జామినర్స్, స్పెషల్ అసిస్టెంటులు చీఫ్ ఎగ్జామినర్ సహా అందరు అరగంటసేపు పని నిలుపుదల ఉద్యమంలో పాల్గొన్నారు.

ప్రతిఫలం పెంపు చేయాలని చీఫ్ ఎగ్జామినర్‌లు కోరుతున్నారు. అందుకు సానుభూతిగా మిగతావారు ఉద్యమంలో పాల్గొన్నారు. ఈ అభ్యర్థన ప్రభుత్వ పరిశీలనలో కలదని ప్రభుత్వ పరీక్షల డిప్యూటీ కమిషనర్ చెప్పిన నీదట వారు తిరిగి మామూలుగా పని చేయడం ప్రారంభించారు. (స్వ.వి.)

గుడివాడ పంచాయతీ సమితి విభజనకు నిర్ణయం

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, నవంబరు 25 : ఆంధ్రరాష్ట్రములో గుడివాడ పంచాయతీ సమితి పెద్దదగుటచే, ప్రభుత్వంవారి ఆదేశాను సారం గుడివాడ సమితిని రెండుగా విభజించి, ఒకటి మోటూరు, రెండవ సమితి పామర్రు కేంద్రములుగా నిర్ణయించి, యీ రెండు సమితులు ఏర్పాటు చేయుటకు గుడివాడ పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అద్దనికి వెంకట సుబ్రహ్మణ్యం అధ్యక్షతన మోటూరు సమితి కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవముగా సభ్యులు ఆమోదించారు.

వ్యవసాయమునకు రూ. 34,000, రహదారులకు రూ. 2,00,000, సాంఘిక సంక్షేమంకు రూ. 3.12,500, ప్రాథమిక విద్యకు రూ. 23,58,500, స్త్రీ సంక్షేమమునకు రూ. 55.000, కొండజాతుల సంక్షేమమునకు రూ. 30,000, సుపోషణకర్చు రూ. 80,000, వైద్య, ప్రజారోగ్యము రూ. 2,38,900, మత్స్య శాఖకు రూ. 12,000, పట్టులపై ఖర్చు చేయుటకు, బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి శ్రీ కె. జి. అప్పారావు 1975—76 సం.నకు ప్రవేశపెట్టిన బడ్జెట్టును సభవారు ఏకగ్రీవముగా ఆమోదించారు.

సోతి ఏరియాలోని పెదలింగాల, తాడిదర్లు, యలకుర్రు, వెన్నపనూడి, పామర్రు పాడు, ఈదులమద్దాలి, తుమ్మలపల్లి, భూషణగుళ్ల, పొనుకుమాడు, అన్నవరం సంచాయతీల లోని ముదికి నీటి కాలవల మీద వంతెనలను ప్రభుత్వము వారిచే నిర్మించుటకు సమితి కంట్రిబ్యూషన్ అయ్యే ఖర్చు 25 వ శాతం ఇచ్చుటకు సభవారు తీర్మానించారు.

గుడివాడ సమితిలో రెండవ పంట వరి క్రింద లోరెలైజు చేసిన 47,000 ఎకరాలలో వరి పండించవలసిందిగా బి. డి. వో. శ్రీ కె. జి. అప్పారావు సభ్యులను అభ్యర్థించారు.

మోటూరు పంచాయతీవారు స్పెషల్ ఆగ్రికల్చరల్ పన్ను విధించుటకు వర్తిమన్ ఇవ్వవలసిందిగా కృష్ణాజిల్లా కలెక్టర్‌ను కోరుతూ తీర్మానించారు.

—:o:—

చీరెలుసహా నేరస్తుని అరెస్టు

ఏలూరు, నవంబరు 25 : తాడేపల్లిగూడెంలో గట్టుపల్లి ఆబ్రహాం వద్ద అయిదు వేల రూపాయల విలువగల చీరెలను పోలీసులు పట్టుకున్నారు. ఇవి దొంగిలించబడినవని తెలుస్తున్నది. అబ్రహాం వీటిని మార్కెట్‌లో విక్రయింప ప్రయత్నిస్తుండగా అనుమానంపై అతనిని సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరరావు అరెస్ట్ చేశారు. అనంతరం ఒక వస్త్ర దుకాణం నుండి పై చీరెలు దొంగిలించినట్లు దర్యాప్తులో తెలుస్తున్నది. నేరస్తుని రిమాండులో ఉంచారు. (స్వ.వి.)

ఒంగోలులో పారిశ్రామిక శిక్షణ సంస్థ: వచ్చేసంవత్సరం ప్రారంభం

ఒంగోలు, నవంబరు 25 : ఒంగోలులో వచ్చే విద్యాసంవత్సరం నుంచి పారిశ్రామిక శిక్షణా సంస్థను ఏర్పాటు చేస్తున్నారు. 280 సీట్లు ఉంటాయి. ఈ సంస్థ ఏర్పాటుకు రు. 28 లక్షలు ఖర్చవుతుంది. అర్థికమంత్రి శ్రీ పిదతల రంగారెడ్డి యీ విషయం ఇక్కడ చెప్పారు. పారిశ్రామిక శిక్షణా సంస్థ లేనిది ప్రకాశం జిల్లా ఒక్కటేనని అయన అన్నారు.

అధికారులు, అనధికారుల సదస్సులో మంత్రి శ్రీ రంగారెడ్డి మాట్లాడారు. జిల్లా అభివృద్ధి కోసం అంతా కలసికట్టుగా పనిచేయాలని కోరారు.

భూములు లేని పేదలకు 13,08,000 ఎకరాలభూమి కేటాయించారు. 5,73,200 ఎకరాల భూమిని ఇంకా సంపిణి చేయవలసి ఉంది.

ప్రకాశం జిల్లాలో 1,28,000 ఎకరాల ప్రభుత్వ భూమిని ఇంతవరకు పేదలకు కేటాయించారు. 53,455 ఎకరాలు ఇంకా పంపిణీ చేయవలసి ఉంది. మూడు నెలలో భూముల కేటాయింపు పూర్తి అయేటట్టు చూడడానికి ఇటీవల మంజూరు చేసిన రెవిన్యూ సిబ్బందిని చేయవలసినదిగా శ్రీ రంగారెడ్డి చెప్పారు.

భూములు కేటాయింపు జరిగిన తరువాత భూగర్భ జలాల కోసం టన్నెడి బావుల ఏర్పాటు చేయవలసినదిగా కలెక్టరుకు చెప్పారు.

ప్రకాశం జిల్లాలోని 31 గ్రామాలలో రక్షిత మంచి నీటి సరఫరా పథకం చేయూనారు. 1975 జూన్ ఆఖరుకు లోపు పథకాలు పూర్తి అవుతాయన్నారు. (స్వ.వి.)

విజయవాడ వార్తలు

మాంటిస్సోరి మహిళా కళాశాల విద్యార్థినుల తల్లిదండ్రుల, అధ్యాపకుల సమిష్టి సమావేశం జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించగా, విద్యార్థుల క్రమశిక్షణ, కళాశాల మౌలిక భవన నిర్మాణానికి అవసరమున్న భూమిని సమకూర్చడం మొదలగు సమావేశములకు పట్టిన పెద్దల సంతర్పకులు యిచ్చు సహకారం కోసం సమ్మతి చేశారు. సెరెంట్స్ అసోసియేషన్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షులుగా శ్రీ ముప్పిన సుబ్రహ్మణ్యశాస్త్రి, ఉపాధ్యక్షులుగా శ్రీ నిరిపురపు సుబ్బారావు, కార్యదర్శిగా శ్రీ అమ్మంగి కృష్ణమూర్తి, మరో 28 మంది సభ్యులుగా కార్యవర్గం ఏర్పాటయింది.

* * *

సెంట్ ఆన్ సిస్టర్స్ నడుపుతున్న ఆల్బర్ట్ స్కూల్ పాఠశాల 75 వ వార్షికోత్సవం, పాఠశాల ఆవరణలో వైభవంగా జరిగింది. రాష్ట్ర విద్యామంత్రి శ్రీ పండితి వెంకటకృష్ణారావు, విద్యార్థినుల విన్యాసాన్ని తిలకించి గౌరవ పంచనం స్వీకరించారు. ఎగ్జిబిషన్‌కు ప్రారంభోత్సవం చేశారు. విద్య క్రమశిక్షణ, మొదలైన నాటిల్లో మప్రసిద్ధమైన సంస్థగా ఈ విద్యాయాన్ని తీర్చిదిద్దుతున్నందుకు పాఠశాల మేనేజిమెంటును విద్యామంత్రి ప్రశంసించారు. ఈ విద్యాలయానికే అంకితమై కృషి చేస్తున్న సెంట్ ఆన్ సిస్టర్స్‌ను మంత్రి ప్రత్యేకంగా కొనియాడారు. విద్యార్థులు దేశానికి ఉపయోగపడేటట్టుగా వారి శీలాన్ని తీర్చిదిద్దవలసిందిగా అధ్యాపకులకు మంత్రి హితబోధ చేశారు. న్యాయశాఖ మంత్రి, ప్రాథమిక విద్య దశలో ఈ పాఠశాల పూర్వ విద్యార్థి అయిన అసిఫ్‌పాషా ప్రసంగిస్తూ, ఈ విద్యాసంస్థను గురించి తాను గర్విస్తున్నానని, విజయవాడ వారందరూ కూడా గర్వించదగిన సంస్థ అని అన్నారు. మదర్ జనిర్ల్ ఏయిరా, మదర్ లయోనిల్లి బిషప్ తుమ్మ, ఇంకా అనేకులు హాజరైనారు. మేరీ ఇమెల్డా స్వాగతం తెలిపారు.

* * *

కృష్ణలంక జ్యోతి బాలమందిర్‌లో నెహ్రూ జన్మదినోత్సవం డా. కొమ్మూరి వేణుగోపాలరావు అధ్యక్షతన జరిగింది. ఉపాధ్యాయిని శ్రీమతి బి. ఎం. ఎస్. సుందరి నెహ్రూ జీవిత విశేషాలను వివరిస్తూ మాట్లాడారు. స్కూల్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీమతి డి. విజయలక్ష్మి వందనసమర్పణ చేశారు.

* * *

కపులా స్టీలు ప్రొడక్ట్సు లేబర్ యూనియన్ కోడెపోయిన రాఘవరావు అధ్యక్షతన సమావేశమై కార్మిక నాయకులు శ్రీ పంగనీటి రాధా, వేమా నాగభూషణం గార్ల మృతికి సంతాపం తెల్పుతూ తీర్మానం చేశారు.

* * *

సిటి కాంగ్రెసు కార్యాలయంలో శ్రీమతి ఇందిరాగాంధి 57వ జన్మదినోత్సవం జరిగింది. సాయంత్రం 5.30కు సిటి కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ కూనపు పూర్ణచంద్రరావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. శ్రీయుతులు ఉప్పుల రాజగోపాలకృష్ణయ్య, దోనేపూడి బ్రహ్మేశ్వరరావు, గడ్డం జోనాతన్, సుంకర కనకారావు, చదలవాడ వెంకటరావు, నై.ఎ. రాఘవరావునాయుడు ప్రధాని శ్రీమతి గాంధి దేశానికి చేస్తున్న సేవలను కొనియాడుతూ ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ చింతుల్ల రామచంద్రరావు స్వాగతం పలికారు. ఉపాధ్యక్షులు శ్రీ పాలిన చిన్న వందనసమర్పణలో కార్యక్రమం ముగిసింది.

స్థానిక భగత్‌సింగ్ సేవాదళ కార్యాలయములో శ్రీ నూకల రామారావు అధ్యక్షతన శ్రీమతి ఇందిరాగాంధి 57వ జన్మదినోత్సవం నిరాడంబరంగా జరిగింది. శ్రీ రామారావు ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిరాగాంధి దేశ సమస్యల పరిష్కారంలో ప్రదర్శిస్తున్న నైపుణ్యాన్ని వివరిస్తూ ప్రసంగించారు. శ్రీయుతులు బొడ్డపాటి సుబ్బారావు, ఎస్. ఎ. పిల్లిభార్గవరావు, ప్రభృతులు కూడా ప్రసంగించారు. శ్రీ తోట సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

* * *

సూర్యారావుపేట లలితమహాలక్ష్మి గుడిలో అధ్యక్షులు శ్రీమతి ఇందిరాగాంధి జన్మదినోత్సవం జరిగింది. మల్లాది రామకృష్ణ శ్రీమతి గాంధి చిత్రపటానికి పూలమాలలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. సమావేశ కార్యదర్శి శ్రీ ఎ. ఏ. లక్ష్మణ ప్రభర్ల పథకాన్ని ఎగురవేశారు. పి. మస్తాన్ వందనసమర్పణ చేశారు.

* * *

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పిరమాదేవి వెంకటనారాయణ ఆదేశం ప్రకారం, శ్రీ కోట శంకరశర్మకు—వారి తండ్రి పి. శే. సుబ్రహ్మణ్యం స్మారకంతో—విజయవాడ సిటీ అటోక్ కమిటీకి సభ్యునిగా చేర్చుకొనడమైనది.

శ్రీ అన్నెం మార్కండేయ, B. A. Spl.)

27—11—74 న ధారవత్తేరం నుంచి జపాన్, బ్యాంగ్‌కాక్, హాంగ్‌కాంగ్, సింగపూర్, తాయిలాండ్‌కో పర్యటనకు బయల్దేరుతున్న సందర్భంలో మా శుభాకాంక్షలు.
ఇట్లు — బంధుమిత్రులు

సుఖ ప్రయాణం కోసం పెట్రోలు పొదుపు కోసం
మీరు కొనవలసినది క్రూసేడర్ మోటారు సైకిల్



శక్తివంతమైన ఎస్‌ఫీట్సు క్రూసేడరు మీకు పెట్రోలు పొదుపు చేస్తుంది. మరియు తక్కువ ఖర్చులో నడిపించవచ్చును. గ్రామ వీధులైనా, నగర రహదారులైనా సమానమైన సౌఖ్యంతో నడుస్తుంది. క్రూసేడర్‌ను నడిపించి చూడండి. అది మీకు బాగా నచ్చేటట్టు చేస్తుంది. మరియు పొదుపు చేస్తుంది.

ఆధరైజుడు డీలర్లు :
పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్
(H. O.) బందరు రోడ్, లబ్బీపేట, విజయవాడ-10
ఫోన్ : నెం. 74060, 73498, 76818.
(బ్రాంచి) స్టేడియం రోడ్, గుంటూరు ఫోన్—నెం. 20871.

జలుబు బంధ

రబెక్స్ లోగల ఆరు గుణకారి మందులు జలుబులను ఇట్టే మాయంచేస్తాయి.

అతి త్వరగా జలుబును, ముక్కు దిబ్బడను పోగొట్టుటకు, రొమ్ములో బిగుపును విడగొట్టుటకు, దేహంలో వేడిని హెచ్చించుటకు ప్రత్యేకంగా సూత్రీకరింపబడింది.

20 మరియు 65 గ్రాముల సీసాలు; 6 గ్రాముల డబ్బాలు అలభ్యమైనవి.

ఉచితం ఒక్కో సీసా మీకు కావాలంటే కూపన్‌ను పంపండి

everest/921a/ACW-11

జిల్లా పరిషత్, కర్నూలు — టెండరు నోటీసు

సంక్షిప్త చిట్ టెండరు నోటీసు నెం. 15/74-75 తేదీ 16-11-74.

1. ఈ క్రింద తెలుపబడిన సామగ్రికొరకై సీలుచేసిన కంగర్లను తేదీ 5—12—1974 సా. 4.00 గం. వరకు ఈ ఆఫీసునందు అందుకొనబడి అదేరోజు సా. 4.30 గం.లకు టెండరర్ల లేక వారి ప్రిన్సిపల్స్‌యొక్క సమక్షమున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా పరిషత్తు, కర్నూలు వారిచే గాని, వారి డిప్యూటీచే గాని తెరువబడును.

2. టెండర్లు అందుకొనబడుటకు నిర్ణయించిన తేదీ, ఏదైన అసాధారణ సెలవు దినమైన యెడల టెండర్లు మరుసటి దినమున పూర్వము తెలుపబడిన కాలము వరకు అందుకొనబడి నిర్ణీత కాలములో తెరువబడును.

3. ఏ కారణము తెలుపకనే ఏ టెండరునైనా, లేక అన్ని టెండర్లనైనా నిరాకరించు హక్కు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా పరిషత్, కర్నూలువారు రిజర్వు చేసికొనియున్నారు.

4. అన్ని రెట్లను అక్షరములలోను, సంఖ్యలలోను రూపాయలు మరియు పైసలలో తప్పక కోట్ చేయవలెను.

5. ప్రతి టెండరుతో బాటు క్రింద తెలిపిన విధముగా ఎర్నెస్టు సొమ్మును "కర్నూలు జిల్లా పరిషత్తు"నకు చెందునట్లు ట్రెజరీలో చెల్లించి పొందిన చలానాను జతపరచి సమర్పించవలెను. ఇ. ఎం. డి లేని టెండరు ఆలోచింపబడదు.

6. సామగ్రులు జి. ఎస్. ఐ. స్పెసిఫికేషన్‌లకు కలిగియుండవలెను.

7. కోట్ చేయుబడు రేట్లు ఎస్. ఐ. ఆర్. జిల్లాపరిషత్ గోడౌన్, కర్నూలు (సిటి) చుట్టు చేర్చుటకు కోట్ చేయవలెను.

8. టెండరు కన్‌ఫర్మేషన్ అయిన తేది నాలుగు నెలల రోజులలోగా సామగ్రిని అందచేయవలెను.

సీలు టెండర్లు

వ.నెం.	స్కీములు యొక్క పేరు	32 ఎం.ఎం. పైపులు	20 ఎం.ఎం. పైపులు	18 ఎం.ఎం. పైపులు	16 ఎం.ఎం. పైపులు	12 ఎం.ఎం. పైపులు	10 ఎం.ఎం. పైపులు	6 ఎం.ఎం. పైపులు	ఇతరములు	ఇ.ఎం.డి. రు.
1.	కొనిద్దాం మన్ పి. యస్. ఎస్. స్కీము	480	141	—	1081	129	686	343	2860	180
2.	,, రమణక్కపేట	—	248	—	1115	635	1366	196	3560	225
3.	,, బుద్దాం	480	141	—	1080	590	686	483	3460	220
4.	,, తొట్టిపల్లి	480	141	—	1080	129	690	338	2850	180
5.	,, కానూర్	—	246	—	1115	287	1364	58	3070	190
6.	,, పెదగాన	—	175	—	871	1052	772	—	2870	180
4.	,, అయ్యవారి, కొత్తపల్లి వెం	—	260	—	1344	643	1080	153	3480	220
8.	,, గుళ్లపల్లి	480	141	—	1080	539	686	464	3390	210
9.	,, తొలకలపూడి	—	126	—	878	181	297	158	1540	100
10.	,, పిరిచెడు	—	3892	—	—	379	1615	984	6870	430
11.	,, పగిడ్యాల	—	99	—	3232	635	430	94	4490	105
12.	,, ఉలిందకొండ	480	389	—	1081	634	684	512	3780	240
13.	,, పెద్దతుంబలం	—	—	525	2757	1200	904	514	5900	370

ఆంధ్రప్రదేశ్,
తే. 16—11—1 74

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
జిల్లా పరిషత్తు, కర్నూలు.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

సహజ సువాసన గల శుద్ధమైన సబ్బు-
మైసూర్ శాండల్ ఇస్తోంది వీరికి అధిక సౌందర్యం

అనిత 16 ఏళ్ల వనిత, ఇప్పుడిప్పుడే పరువప్పిన నారీత్వంచుబలోనున్న అనుభూతిని గ్రహిస్తోంది.
ఆమె వాడే సబ్బు: మైసూర్ శాండల్

22 ఏళ్ల అందాల మాలా బొమ్మ త్వరలో చక్కని వధువు
ఆమె వాడే సబ్బు: మైసూర్ శాండల్

ముప్పైపైన పిల్లలిద్దరు 30 ఏళ్ల నళినికి అలంకరణ కనలు తీరిక లేదామెకి.
ఆమె వాడే సబ్బు: మైసూర్ శాండల్

3 సుందరీమణులు అధిక సౌందర్యంతో మెరిసి పోతున్నా రంటే దానిలో చర్మానికి పోషకాలనిచ్చే చమురు పదార్థాలే కారణం.

తయారుచేయువారు:
గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు.
విశేష విక్రయ ప్రతినిధులు:
మైసూర్ సేల్స్ ఇంటర్‌నేషనల్ లిమిటెడ్
బెంగుళూరు - బొంబాయి - న్యూఢిల్లీ - కలకత్తా - మద్రాసు - సికింద్రాబాదు.

మృదువైన పిల్లలిద్దరు 30 ఏళ్ల నళినికి అలంకరణ కనలు తీరిక లేదామెకి.
ఆమె వాడే సబ్బు: మైసూర్ శాండల్

మైసూర్ శాండల్ సబ్బు మీ చర్మాన్ని నిర్మలంగా, మృదువుగా మరియు మిలమిలా మెరిసేటట్లు వుంచడానికి

మైసూర్ శాండల